ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 9, 2026 | సంపుటి - 22 | సంచిక 108 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP., Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మున్సిపల్ ఎన్నికలకు
# కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత

## ప్రజాపాలనలో రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది.**

2

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టిందని ఈ రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి ఒక స్పష్టమైన కొత్త దిశను చూపిస్తూ అభివృద్ధి–సంక్షేమాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.**

**హైదరాబాద్, జనవరి 8 (నినాదం):**

"రైజింగ్ రేవంత్ రెడ్డి, రెండేళ్ల పాలనలో పదేళ్ల ప్రగతి" పేరుతో స్పీక్ సంస్థ రూపొందించిన సావనీర్‌ను గురువారం నాడు తన నివాసంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డితో కలిసి మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ...ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత వేగంగా అభివృద్ధి, మరింత విస్తృతంగా సంక్షేమం అందేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి నిర్ణయంలో ప్రజలే కేంద్రబిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. పదేళ్లుగా నిర్లక్ష్యం, అవినీతి,

---

గ్రీన్‌లాండ్ కోసం అవసరమైతే
## సైనిక చర్య

- మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా



**వాషింగ్టన్, నినాదం:**

గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుధవారం పేర్కొన్నారు.

6

---

## ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ

- భారత్‌పై పేలనున్న మరో బాంబ్
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా




**వాషింగ్టన్, నినాదం:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

6

---

మా యుద్ధ విమానాలకు
## పెరిగిన గిరాకీ

- ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు
- పాక్ రక్షణమంత్రి ఖవాజా ప్రగల్భాలు



**ఇస్లామాబాద్, నినాదం:**

ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు.

6

---

ప్రఖ్యాత పర్యావరణవేత్త మాధవ్ గాడ్గిల్
## కన్నుమూత



**పూనె, నినాదం:**

ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు.

---

నలుగురు విద్యార్థుల
## దుర్మరణం

- మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు



2

**రంగారెడ్డి, నినాదం:**

రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.

---

కృత్రిమ మేథకు కేరాఫ్
## అడ్రెస్‌గా హైదరాబాద్

- ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జనవరి 8 (నినాదం):**

కృత్రిమ మేధ సాంకేతికలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ (Aiden AI) ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇవ్వాళ తెలంగాణా వైపు చూస్తున్నాయని ఆయన తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. న్యూజెర్సీలోని ప్రిన్స్‌టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ కృత్రిమ మేధలో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఏఐని విస్తృత కార్యకలాపాలకు అభివృద్ధి చేసే సంస్థలను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సిఇఒ కిరణ్ వెంట్రప్రగడ, సిఒఒ శ్రీని కమిడి, కవితా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

2

---

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

- రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి
- టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు
- అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు.

2

---



## విశ్వసనీయతే 'నినాదం' ప్రత్యేకత

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ప్రజాదరణ ఎంతో కృతజ్ఞతనీయం సీఈఓ మోహన్ పూసాల

**హైదరాబాద్, జనవరి 8 (నినాదం):**

వృత్తి విలువలు పాటించటం,విశ్వసనీయత కొనసాగించటమే నినాదం దినపత్రిక ప్రధాన ప్రత్యేకత అని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాదు,బంజారాహిల్స్ లోని తన అధికారిక నివాసంలో నినాదం రంగారెడ్డి జిల్లా 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల్ని వెలికి తీసే క్రమంలో నినాదం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే విధానం ఎంతో అభినందనీయమని స్పీకర్ ప్రశంసించారు. సమాజంలో ఎవరికివారు తమ బాధ్యతలు నిర్వర్తిస్తే సమ సమాజ స్థాపన, సాంఘీక న్యాయం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో సమస్య సందర్భం ఏదైనా అందులో వాస్తవాలు తెలియాలంటే నినాదం దినపత్రిక చదవాలనిపిస్తోందని, పత్రికలోని కథనాలు, వార్త శైలి, భాష, యాస తదితర విషయాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని ప్రస్తావించారు. నినాదం పత్రిక తెలంగాణ ప్రజల గుండెచప్పుడు గా ఉంటూ రాష్ట్ర,దేశ రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులకు కీలకం కావాలని ఆకాంక్షించారు. నినాదం పత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షమై ప్రజా సమస్యలు వెలికి తీయడంలో తనదైన శైలిలో నూతన ఒరవడిని సృష్టించి ముందుకెళ్లాలని సూచించారు. పత్రిక విలువలను కాపాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రతి ఒక్కరి మనసు దోచుకున్న పత్రికగా నినాదం నిలుస్తుందని, ఆ విధంగా ముందుకు సాగాలని కోరారు.

అనంతరం పత్రిక సీఈవో మోహన్ పూసాల మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేని మీడియాగా నినాదం పత్రిక జన్మించిందన్నారు. పత్రిక ప్రారంభమైన తొలిరోజు నుండి ఆవిలువలను పాటిస్తూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నినాదం పయనిస్తోందని స్పష్టం చేసారు.దీనికి ప్రజలు,పాఠకులు,ముఖ్యంగా ప్రకటనల కర్తలు అందించిన సహాయ సాకారాలు కృతజ్ఞతనీయమని గుర్తుచేసారు. వార్త విషయం పత్రిక భాష లిపి యాస సమాచార సేకరణ మొదలగు వాటిల్లో అన్ని ప్రధాన పత్రికలతో పోటీపడుతూ నినాదం ముందుకు సాగి పోతుండడం శుభ సూచికమన్నారు. ప్రజలు,తమ పాఠకులు సైతం నినాదం అందిస్తున్న కథనాలకు నీరాజనాలు పడుతూ అభినందనలు తెలుపుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధి పథంలో ప్రయాణించి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా కృషి చేస్తుందని ధీమా వ్యక్తంచేసారు. కార్యక్రమంలో నినాదం పత్రిక స్టేట్ బ్యూరో కట్టెల మల్లేశం, వికారాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చంద్రశేఖర్, జవహర్ నగర్, రాజేంద్రనగర్ విలేకరులు పందిరి శ్రీనివాసులు, పాతూరి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

---

## రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు

- సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర
- తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు
- ఎపి ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు
- రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం
- ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు
- మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు

**అమరావతి, నినాదం:**

రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

5



---

కువైట్‌లో ఇద్దరు భారతీయులకు
## మరణశిక్ష

మాదక ద్రవ్యాల సరఫరా కేసులో

**న్యూఢిల్లీ,జనవరి8(నినాదం):**

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో కువైట్‌లోని ఓ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మాదకద్రవ్యాలతో పట్టుబడిన ఇద్దరు భారతీయులను దోషులుగా తేల్చి, మరణశిక్ష విధించింది. అయితే, వారిద్దరు భారత్‌లో ఏ ప్రాంతానికి చెందిన వారనే విషయంపై స్పష్టత లేదు. దేశంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది.

2

---

## ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

- అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
- ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
- కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

2



---

## సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి

బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు

ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం

2



పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్లండి

**అమరావతి, నినాదం:**

పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు

---



**అమరావతి, నినాదం:**

వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు.

వైసీపీలా
రప్పా రప్పా విధానం
## మనది కాదు

- ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి
- సమస్యలను పరిష్కరిస్తూనే.. విమర్శలను తిప్పికొట్టాలి
- మంత్రులతో లోకేశ్ వెల్లడి

5



# ప్రజాపాలనలో రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

అహంకార పాలనతో వెనుకబడ్డ తెలంగాణను తిరిగి గాడిలో పెట్టే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను విధానాలుగా మలుస్తూ, మాటలు కాదు – పనులే ప్రామాణికంగా పరిపాలన సాగిస్తున్నామని తెలిపారు. రెండేళ్ల కాలంలోనే రైతులు, పేదలు, మహిళలు, యువత, దళితులు, గిరిజనులు, మైనారిటీలకు న్యాయం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నామని, సంక్షేమ పథకాలను కాగితాలకే పరిమితం చేయకుండా ప్రజలకు అందించామని మంత్రి అన్నారు.రెవెన్యూ శాఖ పరంగా భూ పరిపాలనలో పారదర్శకత తీసుకురావడం, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారాలు చూపడం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఆధునిక సాంకేతికతతో సర్వే ప్రక్రియలను వేగవంతం చేయడం వంటి చర్యలు ప్రజలకు నేరుగా మేలు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, స్పీక్ సంస్థ గౌరవ సలహాదారు అన్నే సత్యనారాయణ, అధ్యక్షుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్ట్‌లు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మీ తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్టవచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.
ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

**పంచాయితీ ఎన్నికల మాదిరే**
**మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం**
**కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు**

**హైదరాబాద్, నినాదం:**

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడిరది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిరదని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ`అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.


Chola Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సి54 & సి55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, తమిళనాడు

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల యొక్క అమ్మకం ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)లను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్నిబట్టి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీతలు / తనఖాదారులు (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం(లు): HL05WGL000044988 1. శ్రీ/శ్రీమతి యాకయ్య పోలేపాక 2. శ్రీ/శ్రీమతి మంజుల పోలేపాక క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇం.నెం. 5017 రాయపర్తి ఎం, ఊకల్ రాయపర్తి వరంగల్, ఆంధ్ర ప్రదేశ్, రాయపర్తి, తెలంగాణ - 506314. మరియు సర్వే నెం. 265 తొర్రూర్ మహబూబాబాద్ తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర తుర్రూర్ 506163 | 11.03.2025 నాటికి బకాయి రూ. 20,06,076/- (రూపాయలు ఇరవై లక్షలు ఆరువేల డెబ్బై ఆరు మాత్రమే) | మహబూబాబాద్, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికార పరిధిలోని వరంగల్ జిల్లా, తొర్రూర్ జి.పి., తొర్రూర్ గ్రామం & మండలం వద్ద ఉన్న సర్వే నెం. 265లోని 121.00 చదరపు గజాలు లేదా 101.17 చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ యావత్తు. సరిహద్దులు:- తూర్పు- 18 అడుగుల ప్రతిపాదిత రోడ్డు, పడమర - ఎం. సాయమ్మ ప్లాట్, ఉత్తరం - 12 అడుగుల ప్రతిపాదిత రోడ్డు, దక్షిణం- విక్రేతల ప్లాట్. | [illegible] | రూ. 18,29,044/- (పద్దెనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) / రూ. 1,82,904/- (ఒక లక్ష ఎనభై రెండు వేల తొమ్మిది వందల నాలుగు రూపాయలు మాత్రమే) | 28-01-2026న మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (బిడ్ దాఖలు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| 2 | రుణ ఖాతా నెం(లు): HL05MIR000043151 & HL31MIR000102037 1. శ్రీ/శ్రీమతి గుంజా జానకి రాములు 2. శ్రీ/శ్రీమతి నాగ గుంజా (అలియాస్) నాగ లక్ష్మీ గుంజా క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: 4-1508, వి బి నగర్ హాలియా, బస్ స్టాండ్ బ్యాక్ సైడ్, అనుముల, తెలంగాణ - 508377. మరియు ఇం.నెం. 3-427, అనన్య వెంచర్, హాలియా, అనుముల మండలం, మెయిన్ రోడ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ- 508377 మరియు సర్వే నెం. 193/2, 193/1/3, ప్లాట్ నెం:71, మధిరిగూడెం గ్రామపంచాయతీ, అనుముల మండలం వెంచర్ అనుముల 508377 | 23/06/2025 నాటికి రూ.20,02,103/- (రూపాయలు ఇరవై లక్షల రెండు వేల వందల మూడు మాత్రమే) | తెలంగాణ, నల్గొండ జిల్లా, నిడమనూరు సబ్ రిజిస్ట్రార్, పేరేరు గ్రామం, మదారిగూడెం గ్రామ పంచాయతీ, నివాస ఏరియాలో ఉన్న 106.00 చ.గ.లు 89 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.1 వద్ద ఉన్న సర్వే నెం.193/2, 193/1/3లో ఉన్న సగం పూర్తి అయిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం-86 పడమర: 32 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం-72 దక్షిణం: ఇతరుల ఖాళీ భూమి. | [illegible] | రూ. 20,89,980/- (ఇరవై లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై రూపాయలు మాత్రమే). / రూ. 2,08,998/- (రెండు లక్షల ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) | 28-01-2026న మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (బిడ్ దాఖలు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| 3 | రుణ ఖాతా నెం(లు): HL04SUR000070620 1. శ్రీ/శ్రీమతి షేక్ ఇంతియాజ్ 2. శ్రీ/శ్రీమతి షేక్ అస్మా క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ప్లాట్ నెం.47, హనుమాన్ నగర్, వివి గిరి నగర్, సూర్యాపేట టౌన్ మరియు జిల్లా, ఈనాడు ఆఫీస్ దగ్గర, సూర్యాపేట, తెలంగాణ-508213. మరియు సర్వే నెం.36/1, ప్లాట్ నెం.05, ఇం.నెం. 3-5-139/4/5/2, జమ్మిగడ్డ ఏరియా సూర్యాపేట్ రెవెన్యూ & మునిసిపల్ పరిధి, సూర్యాపేట టౌన్ సుమంగళి ఫంక్షన్ హాల్ దగ్గర సూర్యాపేట 508213 | 11-02-2025 నాటికి బకాయి రూ.29,17,726/- (రూపాయిలు ఇరవై తొమ్మిది లక్షలు పదిహేడు వేల ఏడు వందల ఇరవై ఆరు మాత్రమే) | సూర్యాపేట్ జిల్లా- 508213, సూర్యాపేట్ మున్సిపల్ పరిధిలోని 965.81 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడి ప్రదేశము కలిగిన 242 చ.గ.లు - 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 3-5-139/4/5/2 గల నివాస ఇల్లు మరియు 242 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస ఖాళీ స్థలం. సరిహద్దులు: గృహం నెం.3-5-139/4/5/2 మరియు 242 చదరపు గజాల భూమికి సరిహద్దులు: ఉత్తరం- ప్లాట్ నెం.4, దక్షిణం- ప్లాట్ నెం.6 (కోల యాదగిరి ఇల్లు), తూర్పు- 25 అడుగుల రోడ్డు, పడమర- ప్లాట్ నెం.12. | [illegible] | రూ. 32,05,121/- (ముప్పై రెండు లక్షల ఐదు వేల నూట ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) / రూ. 3,20,512/- (మూడు లక్షల ఇరవై వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) | 28-01-2026న మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (బిడ్ దాఖలు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| 4 | రుణ ఖాతా నెం(లు): HL30MIR000076653 1. శ్రీ/శ్రీమతి కొండోజు కృష్ణయ్య 2. శ్రీ/శ్రీమతి కొండోజు స్వాతి క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇం.నెం. 6-43, నిడమనూరు మండలం, గ్రామపంచాయతీ రోడ్, నల్గొండ, గ్రామపంచాయతీ దగ్గర, మిర్యాలగూడ, తెలంగాణ- 508278 మరియు ప్లాట్ నెం: 8 & 9, బ్లాక్ నెం: 06 నిడమనూరు నిడమనూర్ నిడమనూర్ నల్గొండ, తెలంగాణ- 508278. | 11-06-2025 నాటికి బకాయి రూ.20,64,327/- (రూపాయలు ఇరవై లక్షల అరవై నాలుగు వేల మూడు వందల ఇరవై ఏడు మాత్రమే) | తెలంగాణలోని నల్గొండ జిల్లా, నడిమన్నూర్ గ్రామం, నడిమన్నూర్ గ్రామపంచాయతీ, బ్లాక్ నెం.6లో ఉన్న సర్వే నెం.157లోని ప్లాట్ నెం. 8,9లకు చెందిన 227.3 చదరపు గజాల విస్తీర్ణం గల ఖాళీ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.10 ఉత్తరం: మిర్యాలగూడ నుండి దేవరకొండ పోవు రోడ్డు, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు. | [illegible] | రూ. 71,30,902/- (డెబ్బై ఒక్క లక్షల ముప్పై వేల తొమ్మిది వందల రెండు రూపాయలు మాత్రమే) / రూ. 7,13,090/- (ఏడు లక్షల పదమూడు వేల తొంభై రూపాయలు మాత్రమే) | 28-01-2026న మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (బిడ్ దాఖలు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| | తనిఖీ తేది& సమయం: 26.01.2026న ఉ.11.00గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | |
| | పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 27.01.2026న సా. 05.00 గం॥ల లోపు. | | | | | |
| 5 | రుణ ఖాతా నెం(లు): HL21HBD000093754 1. శ్రీ/శ్రీమతి బీసు శ్రీకాంత్ 2. శ్రీ/శ్రీమతి బీసు భువన క్ర.సం. 1 & 2 కొరకు చిరునామా: ఇంటి నెం 2-6-88/6/1సి రామ్ నగర్, భువనగిరి నల్గొండ, బస్ స్టాప్ దగ్గర, నల్గొండ, తెలంగాణ - 508116. మరియు: ఫ్లాట్ నెం.206, రెండవ అంతస్తు భువనగిరి గ్రామం భువనగిరి గ్రామం భువనగిరి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం- 508116 | 11-03-2025 నాటికి బకాయి రూ.31,18,780/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల ఎనభై మాత్రమే) | షెడ్యూల్-ఎ:- తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి గ్రామం మరియు మండలం నందు ఉన్న సర్వే నెం.201/పార్ట్, విస్తీర్ణం ఎ. 0-31 గుంటలు, సర్వే నెం.202/పార్ట్, విస్తీర్ణం ఎ:1-00 గుంటలు మరియు సర్వే నెం.203/పార్ట్, విస్తీర్ణం ఎ. 0-07 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ.1-38 గుంటలు గల భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం - సర్వే నెం. 201లోని భూమి, దక్షిణం- సర్వే నెం. 202 & 203లోని భూమి, తూర్పు - రోడ్డు, పడమర - సర్వే నెం. 201 & 202లోని భూమి. షెడ్యూల్-బి:- తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి గ్రామం మరియు మండలం, వార్డ్-2 బ్లాక్ నెం.5 సీతానగర్‌లో ఉన్న సర్వే నెం. 201/పార్ట్, సర్వే నెం.202/పార్ట్ మరియు సర్వే నెం.203/పార్ట్‌లో, శారదా ఎన్‌క్లేవ్ అనే గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులోని గ్రూప్ హౌసింగ్‌లో, 1000 చదరపు అడుగుల సూపర్ బిల్ట్ అప్ ఏరియాతో, 1 కవర్డ్ కార్ పార్కింగ్‌తో సహా 40 చదరపు గజాల అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం గల అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.206 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం - ఖాళీ ప్రదేశం, దక్షిణం- ఖాళీ ప్రదేశం, తూర్పు - 6" వెడల్పు గల కారిడార్, పడమర - ఖాళీ ప్రదేశం. | [illegible] | రూ. 26,65,800/- (ఇరవై ఆరు లక్షల అరవై ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) / రూ. 2,66,580/- (రెండు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల ఎనభై రూపాయలు మాత్రమే) | 23-01-2026న మ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు (బిడ్ దాఖలు డాక్యుమెంటు ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమేటిక్ పొడిగింపులతో) |
| | తనిఖీ తేది& సమయం: 21.01.2026న ఉ.11.00గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | |
| | పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 22.01.2026న సా. 05.00 గం॥ల లోపు. | | | | | |

* చెల్లింపు తేది మరియు/లేదా వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీ కొరకు లేదా బిడ్ డాక్యుమెంట్ పొందుటకొరకు లేదా ఏవైన ఇతర విచారణల కొరకు ఏదేని సహాయం కోసం శ్రీ షేక్ అల్తాఫ్, ఇమెయిల్: <shaikau@chola.murugappa.com>, ఫోన్ నెం.9966867687, శ్రీ కొయ్యడ దుష్యంత్, ఇమెయిల్: <dushyantht@chola.murugappa.com>, ఫోన్ నెం.9912181031, మరియు శ్రీ నూకల సైదులు, ఇ-మెయిల్: <nukalasaidulu@chola.murugappa.com>, ఫోన్ నెం.9000127308, శ్రీమతి కోమల్ శర్మ ఫోన్ నెం.8870464652. శ్రీ షేక్ అల్తాఫ్, ఇమెయిల్: <shaikau@chola.murugappa.com>, ఫోన్ నం.9966867687, శ్రీ అంబాల నరేష్, ఇమెయిల్: <ambalanaresh@chola.murugappa.com>, ఫోన్ నంబర్.9701034031 మరియు శ్రీ నూకల సైదులు. ఇ-మెయిల్: <nukalasaidulu@chola.murugappa.com>, ఫోన్ నెం.9000127308, శ్రీమతి కోమల్ శర్మ ఫోన్ నెం.8870464652 చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.
తేది: 08.01.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: వరంగల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, తెలంగాణ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున


# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

హైదరాబాద్ :

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ[illegible]ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి[illegible]డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ[illegible]ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో`మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయ శాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.




**SHRIRAM FINANCE LIMITED**
Registered Office: Sri Towers, Plot No. 14A, South Phase, Industrial Estate, Guindy, Chennai-600032.
Administrative office: 6th Floor (level 2), Building No. Q2, Aurum Q parc, Gen 4/1, TTC, Thane Belapur Road, Ghansoli, Navi Mumbai-400710.

**DEMAND NOTICE**

Whereas the borrowers/co-borrowers/guarantors/mentioned hereunder had availed the financial assistance from **Shriram Finance Limited, (Formerly know as Shriram City Union Finance Limited, amalgamated with Shriram Transport Finance Company Limited, subsequently Shriram Transport Company Limited name Changed as Shriram Finance Limited)** We state that despite having availed the financial assistance, the borrowers/guarantors have committed various defaults in repayment of interest and principal amounts as per due dates. The account has been classified as Non-Performing Asset in accordance with the directives/guidelines issued by Reserve Bank of India, consequent to the Authorized Officer of SHRIRAM FINANCE LTD. under Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 & in exercise of powers conferred under Section 13(2) read with Rule 3 of Security Interest (Enforcement) Rules, 2002 issued Demand Notices on respective dates mentioned herein below under Section 13(2) of SARFAESI Act, 2002 calling upon the following borrowers /guarantors /mortgagors to repay the amount mentioned in the notices together with further interest at the contractual rate on the amount mentioned in the notices and incidental expenses, cost, charges etc. until the date of payment within 60 days from the date of receipt of notices.
The notices issued to them on their last known addresses have returned un-served and as such they are hereby informed by way of public notice about the same. The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

| Name of the Borrowers(s)/Co-Borrower(s)/Guarantors | NPA DATE: | Date Of Demand Notice: |
|---|---|---|
| **(1) Nayomi G, W/o: Bandaru Naga Mahendhar @ Bandaru Naga Mahendera,** Age: 38 years, Occ: House Wife, R/o: **Address-I:** H.No: 4-137/1A, Near X Road, Ieeja (M), Gadwal (D), **Address-II:** H.No: 25-8-1, Vidhya Nagar, Ieeja (M), Gadwal (D), 509127, Ph No: 9985370724. **(2) Bandaru Naga Mahendhar @ Bandaru Naga Mahendera, S/o: Bandaru Naga Anandam,** Age: 46 years, Occ: Govt Employee, R/o: H.No: 4-137/1A, Near X Road, Ieeja (M), Gadwal (D), Pin Code: 509127, O/o: Police Constable At Gadwal, Ph No: 9985370724. **(3) Nakka Ramulu, S/o: Nakka Krishnaiah,** Age: 40 years, Occ: Govt. Employee, R/o: H.No: 4-125, Rajanagar, Mahaboobnagar (D), Pin Code: 509103, O/o: Police Constable At Ieeja, Ph No: 8498891187. | 30.04.2020 | 22.12.2025 |
| | Outstanding Amount: Rs. 24,58,030/- | Loan Amount: Rs. 10,00,000/- |

....Barrowers/Co-borrower /Guarantors/Legal heirs

**GADWLTF1802280010 - DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY: Schedule "A":** Property on the name of **Bandaru Naga Mahendera,** All that the House No. 6-24-85/1 (old No. 24-85/1) total extent of 194.22 square yards situated at Church area, Ieeja Town and Mandal, Jogulamba Gadwal District and **bounded as follows: Towards East:** House of Ratnamma, **Towards West:** House of Karunamayudu, **Towards North:** Mitta Rameshwara Temple Compound Wall, **Towards South:** Harijanawada Main Road.

In the circumstances as aforesaid, the notice is hereby given to the above borrowers, co-borrowers and/or their guarantors (where ever applicable) to pay the outstanding dues as mentioned above along with future interest and applicable charges within 60 days from the date of the publication of this notice failing which further steps will be taken after the expiry of 60 days of the date of this notice against the secured assets including taking possession of the secured assets of the borrowers and the mortgagors under Section 13(4) of Securitization and Re-construction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and the applicable rules there under.
**Please note that under Section 13 (13) of the said Act, no Borrower shall, transfer by way of sale, lease or otherwise any of his secured assets referred to in the notice, without prior written consent of the secured creditor.**
Dated: 08.01.2026 Authorized Officer
Place: GADWAL, MAHABOOBNAGAR SHRIRAM FINANCE LTD.



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DIST. AT. L. B. NAGAR.**
G.W.O. P. No. 83 of 2025
Between:
Smt. Kondoori Saritha & Others ...PETITIONERS
AND
All Concerned ...RESPONDENTS
To
Whom so ever it may concern
( All Concerned)
Please take notice that the Petitioners filed the above petition U/ s 8 of Hindu Minatory & Guardianship Act 1956 R/w. Sec.29 of the guardianship & wards Act 1890 on behalf of son of petitioner No.1. Master Kondoori Maharnav Son of Petitioner No.1 is minor aged below 18 years, to appoint the petitioner No.1 as guardian to the minor children i.e. son Master Kondoori Maharnav to alienate their undivided share over the petition schedule property by permitting to the petitioner No.1 to execute and register sale deed or deeds on behalf of the minor children, in respect of below mentioned property. The said O.P. No. 83 of 2025 stands posted on 22-01-2026 for appearance and counter of the Respondents. Therefore, if anyone have objection, they should be present in person or through Advocate on the aforesaid date at 10-30 A.M. at Hon'ble Principal District Judge court at L.B. Nagar. Otherwise, you will be set exparte on the said day and the Petition will be decided on merits.
**SCHEDULE OF PROPERTY**
All that House No. 6-42 on Plot No. 42, in Survey No. 48 admeasuring 194 Sq. Yards or 162.20 Sq. Mtrs having plinth area of 920 Sq. Feet of R.C.C., situated at Other Area of Almasguda Village, Balapur Mandal ( earlier Saroornagar Mandal), Ranga Reddy District, Bounded by:
NORTH : Plot No. 43
SOUTH : 25 ft. Wide Road,
EAST : 25 ft. Wide Road,
WEST : Plot No. 49.
**By Order of the Court**
V.ARAVINDA RAO,
B.NAVEEN KUMAR
ADVOCATES
H.No. 3-14-117/24, PLOT No. 24, ROAD No. 2, VIVEKANANDANAGAR COLONY, MANSOORABAD, L.B.NAGAR, HYDERABAD – 68.
PHONE: 7396517776.


# నలుగురు విద్యార్థుల దుర్మరణం

**రంగారెడ్డి, నినాదం:**

రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తా పడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మీర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో వాహనం బోల్తాపడిరది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

ఇందులో భాగంగా కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టిన డ్రగ్ కంట్రోల్ అధికారులు.. ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంఫెటమైన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వీటికి సంబంధించిన ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా.. దోషులకు మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది.

# నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

**రాజధానికి రాజ్యాంగంలో నిర్వచనం లేదు**
**సిఎం, మంత్రులు ఎక్కడుంటే అదే రాజధాని**
**రివర్ బేసిన్‌లో భవనాలు ఎలా నిర్మిస్తారు**
**కనీస సౌకర్యాలు లేని చోట రాజధానిపై హడావిడి**
**అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు**

అమరావతి :
రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటిది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే రాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు.అసలు, నదీ పరివాహకంలో రాజధాని నిర్మాణం సరికాదు అన్నారు వైఎస్ జగన్.. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన.. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని నగరం నిర్మించాలనుకోవడం సరికాదని, రివర్ బేసిన్‌లో భవనం కట్టడానికే సాధారణంగా అనుమతి ఉండదని, అలాంటి ప్రాంతంలో మొత్తం నగర నిర్మాణం చేపట్టాలనుకోవడం ప్రమాదకరమైన, అవివేకమైన నిర్ణయం అని విమర్శించారు వైఎస్ జగన్.అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.

# సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి

అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడిరచింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది

# SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కామ్మర్ జోన్, ఐటి పార్క్, టవర్-బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లే రోడ్, పోరూర్ చెన్నై-600 116, టి.ఎస్.

## స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) లోని నిబంధనల క్రింద స్థిరాస్తిల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను (సెక్యూర్డు అస్తులు) SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకముందు SMHFC గా రెఫర్ చేయబడును) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారి అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత (లు) హామీదారు (లు) లనుండి SMHFC గా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న దిగువ తెలిపిన బకాయిలు మరియు వసూలు తేదీవరు కు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను రాబట్టుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున "ఎక్కడ ఎలా ఉందో ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం. | అస్తుల వివరణ | రిజర్వు ధర, / బయానా | ఇ-వేలం తేది & సమయం | బయానా దాఖలుకు తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | లాన్ నెం. 616339211583462<br>1. నందిపాటి వసుధ భర్త బచ్చు శ్రీనాథ్<br>2. శ్రీ విందు ప్రొప్రైటర్<br>3. బచ్చు శ్రీనాథ్ తండ్రి బచ్చు లక్ష్మణ | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బండ్లగూడ మండలం, బండ్లగూడ ఖల్సా గ్రామంలో గల సర్వే నెం.166 (ఇప్పుడు వార్డు నెం.18 మరియు బ్లాక్ నెం.13గా)లో 99 చ.గ.లు లేదా 82.77 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన మున్సిపల్ నెం.8-1-131 (పాత), 8-1-131/ఎఫ్ (కొత్త) ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : రోడ్, దక్షిణం : రోడ్, పడమర : టి. సురేందర్ యాదవ్ పోర్షన్, ఉత్తరం : రోడ్. | Rs. 57,40,000/-<br>Rs. 5,74,000/- | 28.01.2026 at 11.00 AM to 01.00 PM | 27.01.2026 |
| 2. | లాన్ నెం.606107210157416<br>1. బొమ్మరపు సురేష్, తండ్రి యాదగిరి బొమ్మరపు,<br>2. బి. మాధవి, తండ్రి కృష్ణ,<br>3. శ్రీ జగదాంబ ఎంటర్‌ప్రైజెస్, | నల్లగొండ వద్ద ఎస్‌ఆర్‌ఓ యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, దేశ్‌ముకి గ్రామం వద్దగల 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల.విస్తీర్ణం గల ఒక హాల్, 2 బెడ్ రూమ్స్ & కిచెన్, (ఆర్‌సిసి రూఫ్‌తో 1000 చ.అ.లు) కలిగి ఉన్న ఒకటవ అంతస్తు, మరియు ఒక హాలు, 2 బెడ్ రూమ్స్, కిచెన్ (ఆర్‌సిసి రూఫ్ తో 1000. చ.అ.లు) కలిగి ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, 2 అంతస్తులు గల సర్వే నం. 109 & 108 పై పి లో ప్లాట్ నం. 336పై నిర్మించబడిన గృహము యావత్తు. సరిహద్దులు: తూర్పు: 33' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం. 343 ఉత్తరం: ప్లాట్ నం. 337/హెచ్ దక్షిణం: ప్లాట్ నం. 335. | Rs. 22,70,000/-<br>Rs. 2,27,000/- | 28.01.2026 at 11.00 AM to 01.00 PM | 27.01.2026 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్ వెబ్‌సైట్ చిరునామా: (https://BidDeal.in & https://www.grihashakti.com/pdf/E-Auction.pdf). ఔత్సాహిక బిడ్డర్లు శ్రీ కర్రి సాయిరాం, మొబైల్ నెం. 7032999880, ఇ-మెయిల్ Karri.Sairam@grihashakti.com, మరియు శ్రీ నీలోయ్ దే అతని మొబైల్ నెం. 8655619157, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com. కు సంప్రదించవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ,
తేది: 07.01.2026 / 08.01.2026,
సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,

# ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ఈక్వినాక్స్ బై ఫీనిక్స్-టవర్ 3, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ - 500081

## డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) నిబంధనల క్రింద,

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు చట్టం క్రింద మరియు రూల్ 3 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ మరియు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటిసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా దిగువ రుణగ్రహీతలను కోరారు. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు(లు) నిరాకరిస్తున్నారని దిగువ సంతకందారు కచ్చితముగా విశ్వసించారు. అందువలన రూల్స్ ప్రకారం నోటీసు సేవను అతికించడం మరియు ప్రచురించడం ద్వారా ప్రభావితము అవుతున్నారు. డిమాండ్ నోటీసు(లు) లోని అంశాలు దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేర్లు మరియు చిరునామాలు | రుణం మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి / సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): LNKRM01023-240008027<br>1. శ్రీ వెంకటేష్ పదం తండ్రి శ్రీ లక్ష్మి నర్సయ్య పదం<br>2. మెస్సర్స్ కాకతీయ టయోటా,<br>3. శ్రీమతి కవిత పదం భర్త శ్రీ వెంకటేష్ పదం<br>4. శ్రీ లక్ష్మి నర్సయ్య పదం భర్త శ్రీ రామ్ నారాయణ పదం<br>క్ర.సం. 1, 3 & 4 కొరకు చిరునామా: ఇ.నెం. 2-81, హనుమాన్ నగర్, బొమ్మకల్, కరీంనగర్, హనుమాన్ దేవాలయం దగ్గర, కరీంనగర్, తెలంగాణ-505001. మరియు క్ర.సం. 2 కొరకు చిరునామా: ఇ.నెం. 8-5-1/బి/1, గోదావరిఖని, బై-పాస్ రోడ్, కరీంనగర్, హీరో షోరూమ్ ఎదురుగా-505001, సంప్రదించండి-7013687272. | Rs. 6,00,000/- | 26.12.2025<br>25.12.2025 నాటికి రూ. 6,39,713.92/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల పదమూడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ అధికారం క్రింద బొమ్మకల్ గ్రామ పంచాయతీ పరిధిలలో తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, బొమ్మకల్ గ్రామం వద్ద 121 చ.గ.లు లేదా 101 చ.మీ.ల మొత్తం విస్తీర్ణంతో 458 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి నెం. 2-81 (అసెస్‌మెంట్ నెం. 256) గల ఆర్‌సిసి ఇంటి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఎన్ ఆగయ్య యొక్క ఇ.నెం. 2-82, పడమర: ఎస్. రమణయ్య ఖాళీ ప్రదేశము, దక్షిణం: కొమిరిశెట్టి కిష్టయ్య ఇల్లు, ఉత్తరం: 10' వెడల్పు లేన్ మరియు 30' వెడల్పు రోడ్డు. |

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు(లు) కు కట్టుబడి ఉండాలని మరియు దీనిలో మరియు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు ఖర్చులతో కలిపి చెల్లింపు జరిగే తేదీ వరకు చెల్లించాలని ఇందుమూలంగా సూచించబడుతున్నారు. IKF హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒక సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీతలు పొందిన రుణ సౌకర్యం అనేది స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణం అని రుణగ్రహీతలు గమనించవచ్చు. నిర్ణీత సమయంలోపు రుణగ్రహీతలు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా లేదా చట్టం మరియు దాని కింద ఉన్న నియమాల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని ఉపయోగించి బదిలీ చేయడంతో సహా కానీ పరిమితం కాకుండా స్వాధీనం చేసుకునే హక్కును కలిగి ఉంటారు. సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సెక్యూర్డ్ ఆస్తులను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంటాడు. సెక్యూర్డ్ ఆస్తులను అమ్మిన తర్వాత, తనఖా పెట్టిన ఆస్తుల విలువ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందడానికి సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కును కూడా కలిగి ఉంటాడు. ఈ పరిహారం ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించు కోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13(8) మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద రుణగ్రహీతలు గమనించాల్సిందిగా సూచించడమనది. సదరు రుణగ్రహీతలు సెక్యూర్డ్ క్రెడిటర్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(లు)ను డిస్‌పోజ్ చేయడం లేదా వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తి(లు) బదిలీ చేయకుండా నిరోధించబడ్డారు / నిషేధించబడ్డారు మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం ఆ చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారుడి వద్ద అందుబాటులో ఉంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని రోజులలో దిగువ సంతకందారుడి నుండి దానిని తీసుకోవచ్చు.

ప్రదేశము : కరీంనగర్, తెలంగాణ
తేది : 26.12.2025
సం/- అధీకృత అధికారి
IKF హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

# ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266.
కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గోరెగావ్ (ఈస్ట్) ముంబయి-400063, ఎంహెచ్.

## డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.

జాతీయ కంపెనీ లా ట్రిబ్యూనల్-అహ్మదాబాద్ వారి తేది 24.03.2025న జారీచేసిన ఉత్తర్వులను రికార్డు చేసి తేది 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం, ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ మరియు ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారితో విలీనమైనారు అనంతరం SARFAESI చర్యల క్రింద తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించిన ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ వారు విలీన కంపెనీ అయిన ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వారికి బదిలీ చేసినారు.

తదనుగుణముగా ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ABCL వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీ చేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందు వలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి:

పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు దిగువ కాలం (డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా ABCL చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా కోరడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా ABCLకు తనఖాపెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)ల పేరు & చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది / రావల్సిన బకాయి మొత్తం | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ కొరియర్ సర్వీసెస్, దాని ప్రతినిధి ద్వారా పోరండ్ల అనిల్ కుమార్, 2-6-63, నక్కలగుట్ట, వరంగల్, హన్మకొండ తెలంగాణ -వరంగల్ (అర్బన్)- 506001.<br>2. శ్రీ పోరండ్ల అనిల్ కుమార్ తండ్రి మల్లేశం పోరండ్ల, 11-18-1034, యువజ్యోతి వీధి కాశీబుగ్గ, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506002. ఇ-మెయిల్ : anilkumarporandla89@gmail.com సెల్ నెం.9000466335.<br>3. శ్రీమతి బుర్రా లావణ్య భర్త పోరండ్ల అనిల్ కుమార్, 11-18-1034, యువజ్యోతి వీధి కాశీబుగ్గ, వరంగల్, ఆంధ్రప్రదేశ్ - 506002. ABWARSTS000000825952 | 08.01.2026 & 03.01.2026<br>రావల్సిన బకాయి మొత్తం<br>తేది 06.01.2026 నాటికి రూ. 1,14,73,286/- | గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు వరంగల్ సిటీ, గణేష్‌నగర్ యువజ్యోతి వీధి, కాశీబుగ్గ వద్ద 180 చ.గ.లు లేదా 150.48 చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం. 11-18-1034 గల ఇంటి ఆస్తి. సరిహద్దులు : తూర్పు : పుండారికం ఇల్లు, పడమర : ప్రస్తుతమున్న రోడ్, ఉత్తరం : బి. బ్రహ్మయ్య (లేట్) ఇల్లు, దక్షిణం : రోడ్డు. |
| 2. | 1. మెస్సర్స్ యాపిల్ ఫ్యాన్సీ మరియు స్టేషనరీ, దాని యజమాని ద్వారా మహ్మద్ ఇమ్రాన్, 1వ అంతస్తు, పి.నెం.3 షాప్ నెం.1-1-30/60/20/3, కాప్రా, వినాయక నగర్, ఇసిఐఎల్, హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ- 500062. ఫోన్ 7981563185 మెయిల్ ఐడి : lmranyousufbaig@gmail.com<br>2. శ్రీ మొహమ్మద్ ఇమ్రాన్ తండ్రి మొహమ్మద్ ఫక్రులా, 1-1-30/60/72-83 వినాయక్ నగర్ కాప్రా మండలం, సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి క్రింద ,కాప్రా సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 500062.<br>3. శ్రీమతి పూర్ణిమ పూనాల లక్ష్మణ్ భర్త మహ్మద్ ఇమ్రాన్, 1-1-30/60/72-83, వినాయక్ నగర్,కాప్రా మండలం, సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి క్రింద కాప్రా సర్కిల్ మరియు మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా-500062. ABHYDSTS000000841314 | 08.01.2026 & 03.01.2026<br>రావల్సిన బకాయి మొత్తం<br>తేది 06.01.2026 నాటికి రూ. 59,94,333/- | మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా (వార్డు నెం.1 మరియు బ్లాక్ నెం.1 క్రింద కవర్ చేయబడిన) జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ మరియు మండలం క్రింద కాప్రా, వినాయక్ నగర్ వద్ద 900 చ.అ.ల బిల్టప్ ఏరియాతో 99.48 చ.మీ.లకు సమానమైన 119.00 చ.గ.ల విస్తీర్ణం, సర్వే నెం.20లోని ప్లాట్ నెం.83 పై నం.1-1-30/60/72 & 83 (పిటిఐ నెం.1010119261) గల నివాసి ఇంటి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.73, దక్షిణం : పొరుగువారి భూమి, తూర్పు : ఇం.నెం.1-1-30/60/72 & 83లోని భాగము, పడమర : 20' వెడల్పు రోడ్ |

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీత పైన తెలిపిన విధముగా ABCL కు చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై ABCL కు వారు ముందుకు సాగుతారు.

ABCL కు వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 లోని 54)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని ABCL కు వినియోగించుకుంటుందని తెలియజేయాల్సిన అవసరం లేదు.

ప్రదేశం: వరంగల్, మేడ్చల్- మల్కాజిగిరి, తెలంగాణ
తేది: 09.01.2026
సం/-
అధీకృత అధికారి,
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్

# పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం



## ఏపీ మహిళలు అద్భుతంగా పనిచేస్తున్నారు

### సరస్ మేళాలో సీఎం చంద్రబాబు

గుంటూరు, జనవరి 8 (నినాదం): ఆన్‌లైన్‌లోనే పొదుపు సంఘాలు రుణాలు తీసుకునే సదుపాయం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మహిళా సంఘాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. గుంటూరు నగర శివారులో ఏర్పాటు చేసిన సరస్ మేళాలో సీఎం మాట్లాడారు. పొదుపు సంఘాలకు రూ.26వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశాం. 1.13 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తు న్నారు. పొదుపు సంఘాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. నా మాట విన్న కుటుంబాలు ఇప్పుడు బాగుపడ్డాయి. ఎక్కువ తలసరి ఆదాయం పొందే స్థాయి తెలుగువారి కుటుంబాలే. దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఇక్కడికి తీసుకువచ్చాం. మహిళా శక్తి ఏంటో నాకు తెలుసు. మన రాష్ట్రంలో మహిళలకు ఉత్తర భారతదేశం నుంచి వచ్చి మహిళలకు శిక్షణ ఇచ్చారు. మహిళా సంఘాలను సమర్థవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. మహిళలు ఫ్రీ బస్సుల్లో తిరిగే అవకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది అని సీఎం పేర్కొన్నారు. అంతకు ముందు సరస్ మేళాలో పొదుపు సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం వీక్షించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

# యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

UNITY Small Finance Bank

కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రజ్ (ఈ), ముంబయి-400098.

## స్వాధీనత ప్రకటన అనుబంధము-4 (స్థిరాస్తుల కొరకు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు॥ వాటితో కలిపి నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనది రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు)లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటిలావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయము: 40, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057 మరియు కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్, హౌస్, విద్యానగర్ మార్గ్, కలీనా, సాంటాక్రజ్ (ఇ), ముంబయి -400098 వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు ఒప్పంద రేటు ప్రకారం పెరిగిన వడ్డీ/లెక్కించని వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొ॥గు॥ అదనము. వాటితో కలిపి యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు తుది చెల్లింపు తేదీ వరకు చెల్లించాలి. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | తనఖాపెట్టిన అస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ | డిమాండ్ నోటీసు తేది మరియు రావలసిన బకాయి మొత్తం | లాంఛనప్రాయ స్వాధీనత రకం & తేది |
|---|---|---|---|
| 1. అక్బర్ ఖాన్ కన్‌స్ట్రక్షన్స్ (రుణగ్రహీత) అక్బర్ ఖాన్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతుంది 2. అక్బర్ ఖాన్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. అఫ్సర్ ఖాటూన్ [illegible] USFBHYDGCTL000003292 | ఆస్తి 1: జిహెచ్‌ఎంసి పిటిఐఎన్ నెం. 1041805005, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఈడి బజార్, కుమార్వాడి కాలనీ, అక్బర్ నగర్ వద్ద బ్లాక్ నెం. 8 & వార్డు నెం. 18 లో 250.00 చ॥గ॥లు లేదా 209.00 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎసిసితో 100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన మున్సిపల్ నెం. 18-8-589/1/82 నుండి 85 (కొత్తది), 18-8-589/1/82, 83, 90 & 91 (పాతది) గల ఇంటి [illegible] | 14.10.2025 నాటికి రూ. 2,02,85,349.82 (రూపాయలు రెండు కోట్ల రెండు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల నలభై తొమ్మిది మరియు [illegible]) | 08.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. గౌరి బిల్డర్స్ (రుణగ్రహీత) [illegible] USFBHYDLOAN000005010749 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 49,29,424.24 [illegible] | 07.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDLOAN000005011239 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 34,56,872.94 [illegible] | 06.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBWARLOAN000005006629 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 10,24,329.37 [illegible] | 02.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDLOAN000005017146 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 8,38,799.92 [illegible] | 08.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDMSME000008228 & USFBHYDMSME000009610 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 1,46,58,956.14 [illegible] | 06.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDLOAN000005001838 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 1,02,11,344.72 [illegible] | 07.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] CFSLHYDLOAN000005002285 & USFBHYDLOAN000005010707 | [illegible] | 14.10.2025 నాటికి రూ. 10,04,541.80 [illegible] | 07.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDLOAN000005008575 | [illegible] | 07.08.2025 నాటికి రూ. 75,82,413.16 [illegible] | 08.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDLOAN000005010771 | [illegible] | 07.08.2025 నాటికి రూ. 19,93,050.64 [illegible] | 08.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] USFBHYDMSME000003044 | [illegible] | 07.08.2025 నాటికి రూ. 16,01,791.60 [illegible] | 08.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |
| 1. [illegible] CFSLHYDLOAN000005000379 | [illegible] | 06.06.2025 నాటికి రూ. 17,03,590.97 [illegible] | 02.01.2026 & లాంఛనప్రాయ స్వాధీనత |

తేది: 09.01.2026
ప్రదేశం: తెలంగాణ
సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# పంజాబ్ నేషనల్ బ్యాంక్

ਪੰਜਾਬ ਨੈਸ਼ਨਲ ਬੈਂਕ
పంజాబ్ నేషనల్ బ్యాంక్
...the name you can BANK upon !

SAMB, చెన్నై, 4వ అంతస్తు, పిఎన్‌బి టవర్, నెం. 46-49, రోయపేట్ హై స్కూల్ రోడ్, సిహెచ్-14, ఇ-మెయిల్: zs8341@pnb.bank.in, ఫోన్: 040-28112261-90

## స్థిరాస్తుల అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 200లోని రూల్ 8(6) & 9(1) క్రింద సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి తేది: 20.05.2024న దిగువ తెలిపిన రుణగ్రహీతల యొక్క రుణగ్రహీతలు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు మరియు తదుపరిగా డిఫాల్ట్‌ను కొనసాగించినందున సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులను లాంఛనముగా స్వాధీనం చేసుకొన్నారు. ఆస్తి 1: 10.10.2025 (లాంఛనప్రాయ స్వాధీనత), ఆస్తి 2 & 3: 25.08.2025 (లాంఛనప్రాయ స్వాధీనత).

ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) ల నుండి పంజాబ్ నేషనల్ బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయి మొత్తం రూ. 113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు పైసలు నలభై ఐదు మాత్రమే) పూర్తి చెల్లింపు వరకు తేది: 01.05.2024 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పైన తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" పద్ధతిపై తేది: 28.01.2026న విక్రయించబడును.

రుణగ్రహీత/తనఖాదారు/ప్రమోటర్లు:

1. మెస్సర్స్ గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 6-బి, టిడిపి ఆఫీస్ ప్రక్కన, రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
2. శ్రీ టి.వి. సందీప్ కుమార్ రెడ్డి, తండ్రి శ్రీ టి. సుబ్బరామి రెడ్డి, ఇంటి నెం. 8-2-331/2/ఎ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
3. శ్రీమతి టి. ఇందిరా రెడ్డి, భర్త శ్రీ టి. సుబ్బరామి రెడ్డి, డైరెక్టర్-రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నెం. 6-3-249/5/ఎ, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
4. శ్రీమతి టి. సరితా రెడ్డి, భర్త శ్రీ టి.వి. సందీప్ కుమార్ రెడ్డి, ఇంటి నెం. 8-2-331/2/ఎ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
5. శ్రీ పూర్ణచంద్ర రావు పోపూరి, డైరెక్టర్-రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.
6. మెస్సర్స్ రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బి-1, టిఎస్‌ఆర్ టవర్స్, డి.నెం. 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.
7. మెస్సర్స్ శివాదేవి అర్బన్ ప్రాపర్టీస్ లిమిటెడ్, బి-1, టిఎస్‌ఆర్ టవర్స్, డి.నెం. 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.
8. మెస్సర్స్ ఇందిరా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, 6-3-249/5/ఎ, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-500082.

### తనఖాపెట్టిన ఆస్తుల వివరములు

ఆస్తి 1: రుణగ్రహీత పేరు: మెస్సర్స్ గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్: మెస్సర్స్ ఇందిరా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యజమానిగా ఉన్న (2808 చ॥గ॥లు) నెల్లూరు జిల్లా & మండలం -524001, నెల్లూరు బిట్-2, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ క్రింద మొత్తం ఎ. 2-74 1/2 సెంట్లు, ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూమిని సేకరించింది మరియు మిగిలిన 1 ఎకరం 363/4 సెంట్లు లేదా 351 అంకణాలు లేదా 2808 చదరపు గజాల ఖాళీ స్థలంలోని సర్వే నెంబు. 1239/సి (ఎ. 0-10 సెంట్లు), 1240/ఎ (ఎ. 3-43 సెంట్లు), 1240/బి (ఎ. 0-08 సెంట్లు), 1241 (ఎ. 4-31 సెంట్లు), 1242/ఎ (ఎ. 3-37 సెంట్లు), 1242/బి (ఎ. 0-32 సెంట్లు), మరియు 1243 (ఎ. 3-39 సెంట్లు) మొత్తం ఎ. 15-00 సెంట్లు కొరుమగాని పడమటి భూమికి సంబంధించిన ఖాళీ స్థలం యావదాస్తి.

**రిజర్వు ధర: రూ. 10,26,90,000/-  బయానా: రూ. 1,02,69,000/-**

ఆస్తి 2: రుణగ్రహీత పేరు మెస్సర్స్ గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్:
దిగువ తెలిపిన ఆస్తులు (క్ర.సం. 1 నుండి 31) 4 ఎకరాల 38 గుంటల విస్తీర్ణములో చట్టనపల్లి గ్రామం, ఫరూఖ్‌నగర్ మం॥, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద కలదు. లాట్-1.

| క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో | క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 464/e | 0 | 5 | 17 | 481/ruu | 0 | 6 |
| 2 | 465/e | 0 | 25 | 18 | 486 | 0 | 8 |
| 3 | 466/e | 0 | 2 | 19 | 486 | 0 | 8 |
| 4 | 481/e | 0 | 9 | 20 | 487 | 0 | 4 |
| 5 | 482/e | 0 | 2 | 21 | 487/ru | 0 | 6 |
| 6 | 488/e | 0 | 9 | 22 | 488/ru | 0 | 6 |
| 7 | 486 | 0 | 8 | 23 | 493/E | 0 | 1 |
| 8 | 488 | 0 | 6 | 24 | 481/u | 0 | 7 |
| 9 | 487/uu | 0 | 7 | 25 | 484/ee | 0 | 6 |
| 10 | 488/ru | 0 | 6 | 26 | 481/Ru | 0 | 7 |
| 11 | 493/u | 0 | 2 | 27 | 484/ee | 0 | 6 |
| 12 | 484 | 0 | 7 | 28 | 488/u | 0 | 6 |
| 13 | 487 | 0 | 4 | 29 | 493/e | 0 | 1 |
| 14 | 486/E | 0 | 9 | 30 | 481 | 0 | 7 |
| 15 | 487/Ee | 0 | 7 | 31 | 488/Ruu | 0 | 6 |
| 16 | 493 | 0 | 1 | | మొత్తం: 4 ఎకరాల 38 గుంటలు | | |

2. దిగువ తెలిపిన ఆస్తులు (క్ర.సం. 1 నుండి 12) 6 ఎకరాల 14 గుంటల విస్తీర్ణములో దుశకల్ గ్రామం, ఫరూఖ్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద కలదు. (లాట్-2)

| క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో | క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 205 | 0 | 15 | 7 | 165/U | 0 | 21 |
| 2 | 205/E | 0 | 16 | 8 | 180 | 0 | 13 |
| 3 | 180/Aa | 0 | 5 | 9 | 179 | 0 | 22 |
| 4 | 179/Aa | 0 | 7 | 10 | 345/E | 2 | 34 |
| 5 | 192 | 0 | 10 | 11 | 182/E | 0 | 10 |
| 6 | 193 | 0 | 10 | 12 | 183/Aa | 0 | 11 |
| | | | | | మొత్తం: 6 ఎకరాల 14 గుంటలు | | |

**లాట్-1 & 2: రిజర్వు ధర: రూ. 21,74,04,000.00  బయానా: రూ. 2,17,40,400.00**
(లాట్ 1, 2 లలో పేర్కొన్న ఆస్తులను విడివిడిగా అమ్మబడవు)

ఆస్తి 3: రుణగ్రహీత పేరు: మెస్సర్స్ గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్:
మహబూబ్‌నగర్ జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం, దుశకల్ గ్రామములోని దిగువ తెలిపిన ఆస్తి (క్ర.సం. 1 నుండి 27) వద్ద ఉన్న 70 ఎకరాలు మరియు 38 గుంటల ఖాళీ భూమి: లాట్-3

| క్ర. సం. | సర్వే నెం. | మొత్తం విస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) | క్ర. సం. | సర్వే నెం. | మొత్తం విస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) |
|---|---|---|---|---|---|
| 1 | 345 | 2-34 | 15 | 207/A | 10-22 |
| 2 | 346 | 2-12 | 16 | 242/A | 2-10 |
| 3 | 345/U | 2-34 | 17 | 347/15 | 0-10 |
| 4 | 347/1 | 2-33 | 18 | 137/AA | 0-07 |
| 5 | 347/2 | 1.18 | 19 | 138 | 1-16 |
| 6 | 347/3 | 0-20 | 20 | 241/AA | 1-25 |
| 7 | 347/3 | 8-22 | 21 | 210/U | 1-20 |
| 8 | 206/A | 7-31 | 22 | 346/A | 0-16 |
| 9 | 184/EE | 0-03 | 23 | 241/A | 3-11 |
| 10 | 241/AA | 1-25 | 24 | 206/EE | 3.-36 |
| 11 | 181 | 0-8 | 25 | 204/A | 3-10 |
| 12 | 208/A | 0-05 | 26 | 242/E | 3-10 |
| 13 | 120/A | 0-35 | 27 | 242/Aa | 3-09 |
| 14 | 206/AA | 3-36 | | మొత్తం: 70 ఎకరాల 38 గుంటలు | |

**లాట్-3: రిజర్వు ధర: రూ. 1,03,44,51,000.00  బయానా: రూ. 10,34,45,100.00**

పైన తెలిపిన ఆస్తులకు ఏవైన బ్యాంకుకు తెలిపిన తాకట్టు రుణ భారములు: లేవు

| | |
|---|---|
| బయానా డిపాజిట్ కొరకు ఆఖరి తేది | 27.01.2026న సా. 05.00 గం॥లకు లేదా ఆలోగా |
| అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తుల తనిఖీ తేది | 22.01.2026 |
| ఇ-వేలం తేది మరియు సమయం | 28.01.2026 ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు. |
| బిడ్డు గుణాంకములు (కనీస బిడ్డు పెంపుదల విలువ): రూ. 2,00,000.00 | |
| సంప్రదించు వ్యక్తి | శ్రీ రంజిత్. సి. జి - ఛీఫ్‌మేనేజర్/అధీకృత అధికారి మొబైల్ నెం. 8585013434 |

**SARFAESI చట్టం 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధ అమ్మకపు ప్రకటన**

నియమ నిబంధనలు: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును. (1) సదరు ఆస్తులను "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. (2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిపిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. (3) అమ్మకం వెబ్‌సైట్ https://www.baanknet.com వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా 28.01.2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. (4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు https://www.baanknet.com & www.pnbindia.in ను రెఫర్ చేయగలరు.

తేది: 08.01.2026
ప్రదేశం: చెన్నై
అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్
SAMB, చెన్నై (సెక్యూర్డ్ క్రెడిటార్)

# SHRIRAM FINANCE LIMITED

SHRIRAM Finance

Registered Office: Sri Towers, Plot No. 14A, South Phase, Industrial Estate, Guindy, Chennai-600032.
Administrative office: 6th Floor (level 2), Building No. Q2, Aurum Q parc, Gen 4/1, TTC, Thane Belapur Road, Ghansoli, Navi Mumbai-400710.

## SYMBOLIC POSSESSION NOTICE

Whereas, the undersigned being the authorised officer of Shriram Finance Limited, (Shriram City Union Finance Limited, amalgamated with Shriram Transport Finance Company Limited, subsequently Shriram Transport Company Limited name Changed as Shriram Finance Limited, by it's Incorporation Certificate dt. 13-11-2022) a corporate body registered and incorporated as a company under the Indian companies Act 1956, is doing Non-Banking financial activities, having its Registered Office: Sri Towers, Plot No. 14A, South Phase, Industrial Estate, Guindy, Chennai-600032, Tamil Nadu and having its administrative office 6th Floor (level 2), Building No. Q2, Aurum Q parc, Gen 4/1, TTC, Thane Belapur Road, Ghansoli, Navi Mumbai-400710, under the provisions of the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 (said Act) and in exercise of powers conferred under Section 13(12) of the said Act read with Rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 (said Rules) issued demand notices to the Borrowers details of which are mentioned in the table below to repay the amount mentioned in the said demand notices.

The Borrowers having failed to repay the amount, notice is hereby given to the Borrowers and the public in general that the undersigned has taken Symbolic Possession of the property described herein below in exercise of powers conferred on him/her under Section 13(4) of the said Act read with rule 8 of the said Rules, on this 08.01.2026.

| Borrower Name and Address | Amount due as per Demand Notice |
|---|---|
| (1) Bondili Dharampal Singh, S/o: Bondili Rajkamal Singh, Age: 42 years, Occ: Clinic, R/o: H.No. 19-152/1, Vijaya Nagar Colony, Hajipally Road, Farooqnagar, Shadnagar(M), KV Rangareddy (D), Pincode: 509216, Ph No: 9703385614. (2) Galla Suresh, S/o: G Srimaiah, Age: 42 years, Occ: Real Estate, R/o: H.No. 2-49, Ameerpet (V), Maheshwaram (M), Rangareddy (D), Pincode: 509216, Ph No: 9550449783. (3) Mahaboob, S/o: Mahaboob Rajabali, Age: 35 years, Occ: House Wife, R/o: H.No. 8-211, Kazipoor, Srinivasa Colony, Farooqnagar, Shadnagar (M), Rangareddy (D), Pincode: 509216, Ph No: 8522861588.<br>........Barrowers/Co-borrower /Guarantors/Legal heirs | Rs. 23,67,767.08 (Rupees Twenty Three Lakhs Sixty Seven Thousand Seven Hundred Sixty Seven Rupees and Eight Paisa Only) |

SHADNTF2303270008 - DESCRIPTION OF THE IMMOVABLE PROPERTY: Property on the name of BONDILI DHARAMPAL SINGH, All that the property of open plot No. 30/7 in Sy. No. 157 an extent 325.00 Sq.Yards, or 271.73 Sq.mtrs. Situated at Solipur Village, Farooqnagar Mandal, Rangareddy Dist, and bounded as: Towards East: 30-00" Feet Road, Towards West: Plot No. 30/4, Towards North: Plot No. 30/8, Towards South: Road and Plot No. 30/7P.

This notice is also hereby to caution the general public at large that the authorized officer of SFL is in the lawful Symbolic Possession of the immovable property mentioned herein above and the Borrowers or any person shall not after receipt of this notice transfer by way of sale, lease or otherwise deal with/alienate any of the above mentioned secured assets referred to in this notice, without prior written consent of SFL.

Place: RANGA REDDY
Date: 08.01.2026
Sd/- Authorised Officer,
Shriram Finance Limited

# ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయాలి

## జనవరి నెలంతా ఆపరేషన్ స్మైల్ ప్రత్యేక తనిఖీలు

- బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు
- చట్టవిరుద్ధంగా బాల కార్మికులను వినియోగిస్తే జైలు శిక్ష
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ ప్రతినిధి జనవరి 8 ( నినాదం)**

బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో 12వ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మికులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మేరకు జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని వివిధ శాఖల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.



ముఖ్యంగా కార్మిక శాఖ, పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. పరిశ్రమలు, హోటళ్లు, లాడ్జీలు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, వర్క్‌షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తనిఖీల సమయంలో బాల కార్మికులు లేదా సహాయకులుగా అవసరమైన పిల్లలు గుర్తిస్తే వెంటనే వారిని రక్షించి పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా వీధుల్లో తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కూడా కోరారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని హెచ్చరించారు. అలాగే బడికి దూరమైన పిల్లలను గుర్తించి తక్షణమే పాఠశాలల్లో చేర్పించే చర్యలు తీసుకోవాలని, వారి విద్యకు అవసరమైన అన్ని సహాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలకు దూరంగా జీవిస్తున్న పిల్లలను గుర్తించి, వారి వివరాలు సేకరించి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చాలని తెలిపారు. గత సంవత్సరం 33 కేసులు నమోదు కాగా 28 ఎఫ్ఐఆర్ చేయడం జరిగిందని, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సఖి కేంద్రం నిర్వహణలో నిర్వహించే కేసుల వివరాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిని రాజేశ్వరి, జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం, సఖి కేంద్రం కార్యదర్శి సునీత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్రరాజ్య పెత్తందారీతనాన్ని యావత్ కార్మికలోకం ఖండించాలి

### సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్

**ఖమ్మం, జనవరి 08(నినాదం):**

ప్రపంచంలో నాకు ఎదురేలేదని, నాకు ఎవరు అడ్డు రాకూడదు అని, అన్ని దేశాలు నా చెప్పు చేతల్లో ఉండాలని, ప్రపంచ సంపదపై నాకు ఒక్కడికే అధికారం ఉన్నదని విర్రవీగుతూ ఇటీవల ఒక సార్వభౌమాధికార దేశ అధ్యక్షుడిని అతని భార్యను ముందస్తు సమాచారం లేకుండా ఏకపక్షంగా అపహరించుకపోవడం ప్రపంచ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఈ చర్యను ప్రజాస్వామ్యవాదులతో పాటు యావత్ ప్రపంచ కార్మికలోకం ముక్తకంఠంతో ఖండించాలని సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. గురువారం ఖానాపురం హవేలి సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో వెనుజులా దేశంపై అమెరికా దురాక్రమణ చర్యను ఖండిస్తూ, వెనుజులా దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను, అతని భార్య ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇల్లందు క్రాస్ రోడ్ లో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో విష్ణు తో పాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి రమ్య, దొంగల తిరుపతిరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ వెనిజులా దేశ సార్వభౌమాధికారాన్ని సైతం లెక్కచేయకుండా ఆదేశ అధ్యక్షుడు నికోలస్ మధురోను దుర్మార్గంగా బంధించి తన దేశానికి తరలించడం దుస్సాహస చర్యగా అభివర్ణించారు. అమెరికా ఏమన్నా ప్రపంచ పోలీసా, ఏ అధికారంతో ట్రంపు ఈ చర్యకు పాల్పడ్డాడో ఎవరికి అంతుచిక్కని ప్రశ్న అని అన్నారు. వెనిజులాలో ఉన్న అపారమైన ఆయిల్ నిల్వలను కొల్లగొట్టడానికి, అక్కడ తన ధైనాతీత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం ట్రంపు ఈ దుశ్చర్య కు పాల్పడ్డాడని ఆరోపించారు. ఇలాంటి అప్రాజస్వామిక చర్యలను ఖండించకపోతే మిగతా దేశాలకు ఇదే గతి పడుతుందని, ఇప్పటికైనా భారతదేశం లాంటి ప్రజాస్వామ్య దేశాలు, ప్రజలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, సిఐటియు నాయకులు కర్ల వీరస్వామి, వేదగిరి మురహరి, చారు ప్రసాద్, మాచర్ల గోపాల్, కంకణాల రాములు, తాళ్లపూడి మంగమ్మ, భూక్య వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, హనుమంతరావు, సత్యనారాయణ, స్టోర్ హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 8 (నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామకృష్ణ థియేటర్లో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అభిమానుల సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ అన్న పిలుపుమేరకు అభిమానులంతా సామాజిక సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివరాత్రికి శ్రీశైలం పాదయాత్ర చేస్తున్న శివ స్వాములకు వారితోపాటు పాదయాత్ర చేసే వారికి పండ్లు, మంచినీళ్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందని అభిమానులంతా ఆ కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శులు ఎన్టీఆర్ శివ, కుమార్, పట్టణ అధ్యక్షులు పిజే డప్పు రవి పుట్ట శివ బాలకృష్ణ చారి గిరి కార్తీక్ శేఖర్ నాగనూరు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు


### రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం)**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు.నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి కళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు.ఇందిరా మహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గుర్తు చేశారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటిగా అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోందని, కుటుంబ విభేదాలు బయటపడటం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్ ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ యుగంధర్

**ఖమ్మం, జనవరి 8(నినాదం):**



సీఎం కప్ టోర్నమెంట్ ర్యాలిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. గురువారం ఖమ్మం నగర పరిధిలోని జడ్పీ సెంటర్ నుండి సర్దార్ పటేల్ స్టూడియో వరకు ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జ్యోతి ప్రజ్వాన చేసిన రాష్ట్ర నాయకుడు డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ నేటి యువత అని రంగాలతో పాటు క్రీడారంగంలో సైతం రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడ అధికారి సునీల్ రెడ్డి, వివిధ రంగాల్లో ఉన్న అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఖబడ్దార్ కేటీఆర్.. నోరు అదుపులో పెట్టుకో

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం, జనవరి 08(నినాదం):**

ఖమ్మం జిల్లా పర్యటనలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.. గురువారం మాజీ మంత్రి కేటీఆర్ జిల్లాలో పర్యటనలో భాగంగా బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఉదయం నుంచి మాట్లాడుతూ మంత్రి తుమ్మలపై అసభ్య వ్యాఖ్యలు చేశారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ నువ్వు ఎక్కడో ఏసి రుములలో కుర్చుని,తప్పుడు మాటలు విని ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఖమ్మం జిల్లా ప్రజలు సహించారు..ఎవరు అవినీతి పరులో ప్రజలందరికీ తెలుసాన్నారు..అధికారం పోయి కోర్టులు చుట్టూ తీరుగుతు,విచారణ ఎదుర్కొంటున్నారో ప్రజలందరికీ తెలుసు అని, సీతారామ ప్రాజెక్టు పై మేము చర్చకు సిద్ధమన్నారు..10 వేల కోట్ల ఖర్చు పెట్టి 10 ఎకరాలకు కూడా నీళ్ళు ఇవ్వలేదని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన తరువాత రాజీవ్ లింక్ కెనల్ ని 100 కోట్లుతో ఏర్పాటు చేసి ఈరోజు వైరా రిజర్వాయర్ కు,అదేవిధంగా సత్తుపల్లి,మధిర నియోజకవర్గలకు నీళ్ళు ఇస్తున్నా



మన్నారు..ఇంత వరకు పర్యావరణ అనుమతులు గాని,అటవీ శాఖ భూముల కాలేదు,ఎక్కడ 90శాతం పూర్తైందో బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు..గ్రామాల అభివృద్ధిలో ముగ్గరు మంత్రులు పోటీ పడి అన్ని రకాలుగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేస్తున్న విషయం మర్చిపోయి,కమీషన్ల కోసం చేస్తున్నారని చెప్పాడం విడ్డురంగా ఉందన్నారు..మంత్రి వర్గంలో 40 సంవత్సరాల రాజకీయం లో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు పై స్థాయి, హద్దులు దాటి మాట్లాడటం సరికాదని విమర్శించారు..నీకు ఉన్న వయస్సు లో ఆయన్ను అనే స్థాయి నీకు లేదన్నారు..అదేవిధంగా భట్టి విక్రమార్క గారు చేసే అభివృద్ధి ఏంటో ఒక్కసారి గ్రామీణ ప్రాంతాల్లో పోతే తెలుస్తుందన్నారు..పువ్వాడ అజయ్ ఇంట్లోనో,వద్దిరాజు రవిచంద్ర ఇంట్లోనో కుర్చుని మాటలు చేప్పాడం కాదన్నారు..భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి 30 శాతం కమిషన్లు తీసుకుని అభివృద్ధి చేస్తున్నారనేది తీవ్రంగా ఖండించారు,బహిరంగా చర్చకు రావాలని డిమాండు చేశారు..జిల్లాలోని ముగ్గురు మంత్రులపై విమర్శించే తీరు చూస్తే కేటీఆర్ లో అసహనం పరాకాష్టకు చేరిందని అన్నారు,కేటీఆర్ భాష మంచిది కాదని హితవు పలికారు..పాఠశాలలు,వైద్యశాలాలు,అదేవిధంగా నీటి సౌకర్యం,అదే విధంగా రైతుల పంట సేకరణ,500 రూపాయలు బోనస్,అన్ని విషయాల కూడా మా ప్రభుత్వం అమలు చేస్తున్నాయని తెలిపారు..గత పది సంవత్సరాల చేసిన పనుల కంటే ఈ రెండు సంవత్సరాలలో చేసినవి విచారణకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు..గ్రామీణ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధిని,సంక్షేమాన్ని చూపిస్తం మీరు రాండి,లేకపోతే మీ మనుషులను పంపించండి అని సవాలు చేసారు.



## ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యం

### సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం, జనవరి 8 (నినాదం)**

మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ప్రతి ఇంటికీ నిత్యం స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా గ్రామపంచాయతీ పనిచేస్తోందని సర్పంచ్ మర్రి సంధ్య తెలిపారు. ఈ క్రమంలో గ్రామంలో కొనసాగుతున్న తాగునీటి సరఫరా పనులు, మౌలిక సదుపాయాల నిర్వహణను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో గతంలో తలెత్తిన తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పైపులైన్‌ల లీకేజీలు, మోటార్ల సామర్థ్యం, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల శుభ్రత మరియు మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా నీటి కొరత తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధం చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి రోజు నిర్దిష్ట సమయానికి నీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ మరింత కఠినతరం చేస్తున్నామని వెల్లడించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న , తాగునీటి సరఫరా విషయంలో సమస్యలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ కార్యాలయానికి లేదా అధికారులకు తెలియజేయాలని గ్రామస్తులను కోరారు. ప్రజల సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని సర్పంచ్ మర్రి సంధ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి హాలో మల్లారెడ్డి, సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నీటి సరఫరా సిబ్బంది, సంబంధిత అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై ఏఈకి వినతి

### చింతిర్యాల కాలనీ సర్పంచ్, ఉప సర్పంచ్ విజ్ఞప్తి

**అశ్వాపురం, జనవరి 8 (నినాదం)**



చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గురువారం అశ్వాపురం విద్యుత్ శాఖ ఏఈని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన త్రీ ఫేస్ విద్యుత్ లైన్ కింద ఎల్‌టీ లైన్ ఏర్పాటు చేస్తే వీధి దీపాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని వారు ఏఈ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కొన్ని కుటుంబాలకు విద్యుత్ స్తంభాలు దూరంగా ఉండటంతో కరెంట్ మీటర్ల వినియోగంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కొన్ని లైన్లలో లూజ్ సమస్యలు ఉన్నాయని, స్మశానవాటిక వద్ద విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, దానిని తక్షణమే పునరుద్ధరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న ఈ అన్ని సమస్యలపై విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అశ్వాపురం విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ...

### అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్...

### బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు : జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 08:(నినాదం)**

జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తు న్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్క రించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవ వేడుకలను నిర్వ హిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాల అమ లులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నా రు.దివ్యాంగుల వివాహ ప్రోత్సాహ కం సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దర ఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాం గ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరిక రాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అర్హులైన దివ్యాంగులందరికి పార దర్శకంగా సదరం సర్టిఫికెట్ అందిం చేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫి కెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని





అన్నారు. ప్రజావాణి కా ర్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమ స్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సి పాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగు లకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు. నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని, కేం ద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.హైదరా బాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమ యంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాం గ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం ఆత్మ గౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమ స్యలు రాకుండా చూడాలని కోరా రు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎఐ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందిం చి నందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞ తలు తెలిపారు.అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. డా. వేణుమాధవ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధు లు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులకు సహకరించవద్దు





### గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు

### బుడుగుల గొత్తి కోయగూడెంలో దుప్పట్లు పంపిణీ చేసిన సీఐ

**మణుగూరు జనవరి 8 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న బుడుగుల గొత్తకోయ గ్రామంలో మణుగూరు సిఐ నాగబాబు పర్యటించారు. గురువారం అక్కడ ఉన్న గిరిజనులకు దుప్పట్లు శాలువాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక శక్తులకు సహకరించవద్దు, మీ గ్రామాల్లోకి గుర్తు తెలియని వ్యక్తులు వస్తే ఆశ్రయం కల్పించవద్దు అలా వచ్చే వ్యక్తులు కొన్ని తీవ్రవాద సంస్థలకు చెందిన వ్యక్తులుగా పరిగణించబడుతుందని ఆయన హెచ్చరించారు. అందులో ముఖ్యంగా మావోయిస్టు పార్టీకి చెందిన కార్యకర్తలు సానుభూతిపరులు మాజీ నక్సలైట్స్ వచ్చిన వారికి ఆశ్రయం కల్పిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. అటువంటి వ్యక్తులు శాంతి భద్రతలకు విఘాతం కల్పించే విధంగా ప్రవర్తించే ప్రమాదం ఉందని ఈ విషయంలో ఘ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంతోకాలంగా పక్క రాష్ట్రమైన చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి పొట్ట చేత పట్టుకుని పిల్లాపాపలతో వలస వచ్చి ఇక్కడ స్థిరంగా ఉంటున్నారని అటువంటి జీవితాన్ని చేతులారా పాడు చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. మీ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల గా సహకరిస్తుందని,ప్రభుత్వ పథకాలు అమల్లోకి వచ్చాయని వాటిని పొందుతూ అటవీ ఉత్పత్తుల ద్వారా జీవనంహాయిగా గడుపుకోవచ్చని ఢఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మీ పిల్లలకు ఇప్పటికే చదువు పెద్దవారికి పనులు కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని ఈ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరో గుర్తు తెలియని మావోయిస్టు పార్టీకి చెందిన కార్యకర్తలు గాని సానుభూతిపరులకు ఆశ్రయం కల్పిస్తే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మళ్లీ మీ పిల్ల పాపలకు దూరం అయిపోతారని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. మీ ఆదివాసి గ్రామాలకుకూడా రహదారి సౌకర్యము విద్య వైద్యం విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలు గా చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది ఎస్సైలు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## పండుగకు ఊరు వెళ్తున్నారా..

### ఊరెళ్లే వేళ అప్రమత్తతే భద్రత స్థానిక సీఐ జి. అశోక్ రెడ్డి సూచనలు

**అశ్వాపురం, జనవరి 8 (నినాదం)**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంతూళ్లకు వెళ్లే మండల వాసులు తగిన జాగ్రత్తలు పాటించాలని స్థానిక సీఐ జి. అశోక్ రెడ్డి సూచించారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే వారు ముందుగా తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం తదితర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని, వీలైనంత వరకు బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే ఇళ్ల వద్ద, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలను నివారించవచ్చన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా మండల వ్యాప్తంగా చోరీలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు చేపట్టిందని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని సీఐ తెలిపారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏవైనా అనుమానాలు వచ్చినా వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలంతా సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని సీఐ అశోక్ రెడ్డి ఆకాంక్షించారు.

**చైనా మాంజాపై నిషేధం**

చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. చైనా మాంజా వల్ల రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురికి గొంతులు కోసుకుపోయే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రజలంతా సాధారణ దారాన్ని ఉపయోగించి పతంగులు ఎగరవేయాలని సూచించారు

# వైకాపాలా రప్పా రప్పా విధానం మనది కాదు

**ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి**

**సమస్యలను పరిష్కరిస్తూనే..విమర్శలను తిప్పికొట్టాలి**

**మంత్రులతో లోకేశ్ వెల్లడి**



**అమరావతి, జనవరి8 (నినాదం):** వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు. మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# అమరావతిలో దేవతలా.. ఎక్కడా కనిపించరే?

**మనుషులు, వాళ్ళ కష్టాలు కనబడుతున్నాయి**

**చంద్రబాబు వ్యాఖ్యలపై మాజీ ఎంపి చింతా మోహన్ ఎద్దేవా**



**గుంటూరు, జనవరి8 (నినాదం):** తెలుగు మహాసభల్లో అమరావతి దేవతల రాజధాని అని చంద్రబాబు అనడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి చింతామోహన్ ఎద్దేవా చేశారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్న తనకు ఎక్కడా ఒక దేవత కూడా కనపడలేదనీ, ఒక్క దేవత అయినా కనపడితే మాట్లాడదాం అనుకున్నానని కానీ మనుషులు, వాళ్ళ కష్టాలు కనబడుతున్నాయే తప్ప, ఎక్కడా దేవతలు కనబడడం లేదు.. అని చింతామోహన్ ఎద్దేవా చేశారు. గురువారం చింతామోహన్ మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా రాజధాని నిర్మాణానికి వెయ్యి ఎకరాలు చాలునన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి లక్ష ఎకరాలు అవసరం లేదు అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు అమరావతి రాజధానిని కోరుకోవడం లేదు అని అన్నారు. వారానికి ఒకసారి ఢిల్లీకి చంద్రబాబు పరుగులు తీస్తున్నారని విమర్శించారు. అమరావతి మరో కర్నూల్ అవుతుందనే అనుమానం కలుగుతోందన్నారు. రాజధాని ప్రాంతంలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గమని మండిపడ్డారు. కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ హృదయంలో నుంచి ఉపాధి హామీ చట్టం పుట్టిందని చెప్పారు. దేశ స్వాతంత్రం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ ఎన్నో పోరాటాలు చేశారు అని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కారంచేడు, చుండూరు తరహాలో తెలియకుండా అనేక హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. దేశంలో జ్యుడిషియల్ వ్యవస్థ బలహీనపడుతోందన్నారు. కోట్ల రూపాయలు ఉన్న వారి కోసమే కోర్టులు ఉన్నట్లు న్యాయ వ్యవస్థ మారుతోందని ఆరోపించారు. కోర్టులలో ఆర్థికపరమైన అంశాలు, టెండర్లు, కాంట్రాక్టులు వంటి తగాదాలపై మాత్రమే కేసులు జరుగుతున్నాయన్నారు. సామాజిక న్యాయంపై ఏమాత్రం కోర్టులలో కేసుల విచారణ జరగడం లేదు అని చెప్పారు. సామాజిక స్పృహ తో జడ్జీలు పనిచేయవలసిన అవసరం ఉందని చింతామోహన్ కోరారు. రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రూ.4 వేల పెన్షన్ ఇస్తే పేదరికం నిర్మూలన జరగదు అని చెప్పారు. ఉద్యోగాలు, స్వయం ఉపాధికి రుణాలు కేటాయించాలని కోరారు. గ్రామాల్లో మూడు పూటలా భోజనం చేసే పరిస్థితి లేక, ఒక పూట భోజనం చేసి అర్థాకలితో జీవించే కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ ÷నాన్స్ కార్పొరేషన్ కు నిధులు కేటాయించడం లేదని అన్నారు. ఎస్సీ ÷నాన్స్ కార్పొరేషన్ కు వచ్చే బడ్జెట్లో కనీసం వెయ్యి కోట్ల రూపాయలు బడ్జెట్ పెట్టాలని చెప్పారు. అర్హులైన ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం రుణాలు ఇవ్వాలన్నారు. 11 ఏళ్లు వైఎస్ కుటుంబం రాష్ట్రాన్ని పరిపాలించిందని, 15 ఏళ్లు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాయలసీమకు చేసింది సున్నా అని ఎద్దేవా చేశారు. జగన్ కి కేసుల భయం, చంద్రబాబు నాయుడు నిధులు కోసం బిజెపికి మద్దతు ఇస్తున్నారు అని ధ్వజమెత్తారు. వైసిపి, టిడిపి రెండు ప్రాంతీయ పార్టీలు ఏపీలో ఒకరిపై ఒకరు తిట్టుకుంటారని, ఢిల్లీలో కలిసుంటారు అని, బిజెపికి మద్దతు ఇస్తారు? ఆ మూడు పార్టీలు త్రీ ఇన్ వన్ అని చింతామోహన్ అన్నారు. ఈ విలేకరులు సమావేశంలో ప్రముఖ దళిత నాయకులు అన్నవరపు కిషోర్ పాల్గొన్నారు.

# పూరి-తిరుపతి రైలు బోగీలో మంటలు

**వెంటనే రైలును ఆపి మంటలను ఆర్పిన సిబ్బంది**

**రాజమండ్రి, జనవరి8 (నినాదం):** పూరి నుంచి తిరుపతి వెళ్లే 17479 నంబర్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో రైలు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయింది. రైలులోని బీ5 బోగీలో నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రయాణికులను సురక్షితంగా బోగీల నుంచి కిందకు దింపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రైల్వే అధికారులు తెలిపారు. ఘటనకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకుని మంటలు వచ్చిన బోగీని పరిశీలించింది. ఈ ఘటనతో కొంతసేపు రైలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు గంటా 40 నిమిషాల పాటు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో రైలును అధికారులు నిలిపివేశారు. విస్తృత తనిఖీల తర్వాత రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి తిరుపతికి రైలు బయలుదేరి వెళ్లింది.

## గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

**వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం**

**అనంతపురం, జనవరి8 (నినాదం):** రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. ఇంజిన్ నుంచి విడిపోయాయి. ఇంజిన్ దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఇంజన్‌ను ఆపేశారు. రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక లోపంపై విచారణ చేపట్టామని తెలిపారు. బోగీలను మళ్లీ అనుసంధానం చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ



**తిరుమల, జనవరి8 (నినాదం):** వైకుంఠ ద్వార దర్శనానికి గురువారం ఆఖరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుమలకు తరలివచ్చారు. దీంతో ఆలయ మాఢవీధులు భక్తుల గోవిందనామ స్మరణతో మారు మ్రోగిపోతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లన్ని నిండిపోగా శిలాతోరణం వరకు క్యూ లైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న 85,752 మంది తలనీలాలు సమర్పించుకోగా 19,443 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ.4.69 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి**

**తిరుపతి, జనవరి8 (నినాదం):** కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం ఉదయం నారాయణవనం మండలం భీమునిచెరువులో రూ.5.00 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్డుకు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో పల్లె పండుగ 2.0 ద్వారా ప్రభుత్వం ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5.00 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఇదే విధంగా అన్నీ గ్రామ పంచాయతీలలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం జడ్పీ ÷నాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ తమ స్వగ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణానికి రూ.5.00 లక్షలు మంజూరు చేసిన తమ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మూడేళ్ల తర్వాత కాదు.. ఇప్పుడే చూసుకుందాం రండి

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి జెసి ప్రభాకర్ రెడ్డి సవాల్**

**అనంతపురం, జనవరి8 (నినాదం):** రాయలసీమ పౌరుషంపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేతిరెడ్డి వ్యాఖ్యలు రాయలసీమ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. 'నేను రాయలసీమ బిడ్డనే.. నాకు పౌరుషం ఉంది. కానీ కేతిరెడ్డి కుటుంబానికే పౌరుషం లేదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు మూడేళ్ల తర్వాత చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారని, దమ్ముంటే ఇప్పుడే రావాలని సవాల్ విసిరారు. 'మూడేళ్ల తర్వాత కాదు.. ఇప్పుడే చూసుకుందాం రండి' అంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. రాయలసీమకు పౌరుషం లేదని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడటం దురహంకారమని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాయలసీమ ప్రజలు చెప్పులతో కొడతారని జేసీ హెచ్చరించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఉప్పు కారం తిన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇప్పుడు ఎక్కడ? ఆయన కొడుకులు ఎక్కడున్నారు? అంటూ ప్రశ్నించారు. ధర్మవరంలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 'గుడ్ మార్నింగ్' అంటూ షో చేయడం తప్ప ప్రజలకు ఏం చేశారని విమర్శించారు. 'పౌరుషం లేని మీరు రాయలసీమ పౌరుషం గురించి మాట్లాడతారా?' అంటూ మండిపడ్డారు. నీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ రాజకీయాలు చేస్తే రైతులే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేతిరెడ్డి వద్ద ఉన్న కార్లు, గుర్రాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు మంచివారు కాబట్టే ఇప్పటి వరకు ఓపికగా ఉన్నామని, అభివృద్ధి కోసం ఆయన తిరుగుతుంటే.. వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇంకోసారి రాయలసీమ పేరు తీస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. దమ్ముంటే రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని.. చంద్రబాబు ఏం చేశారో?.. జగన్ ఏం చేశారో? ప్రజల ముందు తేలుద్దాం అంటూ జేసీ ఛాలెంజ్ విసిరారు. చీము, రక్తం ఉంటే తాడిపత్రికి రావాలన్నారు. అవసరమైతే మళ్లీ జైలుకి వెళ్లడానికి కూడా సిద్ధమేనని జేసీ స్పష్టం చేశారు. కేతిరెడ్డి కుటుంబం రాయలసీమ ప్రజలను తక్కువ అంచనా వేస్తే తగిన ఫలితం తప్పదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.

# డ్వాక్రా బజార్‌లో హల్వా రుచి చూసిన బాబు

**గుంటూరు, జనవరి8 (నినాదం):** గుంటూరు నగర శివారులో సరస్ ప్రదర్శన - అఖిల భారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం స్వయంగా పరిశీలించారు. ఒక స్టాల్‌లో ఏర్పాటు చేసిన మాడుగుల హల్వా రుచి చూసి.. టేస్ట్ బాగుందని నిర్వాహకులను అభినందించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను సీఎం ఆసక్తిగా తిలకించారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే మాధవి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమరావతిపై జగన్ అసత్య ప్రచారాలు

**రివర్‌కు, రివర్ బెడ్‌కు తేడా తెలియకుండా వ్యాఖ్యలు**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి నారాయణ**



**అమరావతి, జనవరి8 (నినాదం):** జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారు. అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పన్నారు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదుని మంత్రి హితవు పలికారు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాగే వ్యవహరిస్తే.. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని హెచ్చరించారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయి. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తాం. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని నారాయణ తెలిపారు.

## ఇంకా మండుతూనే ఉన్న బ్లో ఔట్

**అదుపులోకి రాని మంటలు**

**కోనసీమ, జనవరి8 (నినాదం):** ఇరుసుమండ వద్ద ఓఎన్‌జీసీ బావిలోసంభవించిన బ్లోఅవుట్ ఇంకా అదుపులోకి రాలేదు. వరుసగా నాలుగో రోజూ అగ్నికీలలు ఎగసిపడుతూనే ఉన్నాయి. ఈ నెల 5న బ్లోఅవుట్ జరిగినప్పుడు భారీ మంటలు రాగా.. ప్రస్తుతం ఉధృతి తగ్గింది. ప్రమాద స్థలానికి 10 మీటర్ల దగ్గరకు వెళ్లి సిబ్బంది నియంత్రణ చర్యలు చేపడుతున్నారన్నారు. మంటల్ని అదుపు చేసేందుకు నీటిని విరజిమ్మే ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. మంటలు పూర్తిగా ఆర్పేందుకు మరికొన్ని రోజుల సమయం పట్టే అవకాశం ఉంది.

## వైకాపాలో లోపించిన అంతర్గ ప్రజాస్వామ్యం: యనమల

**అమరావతి, జనవరి8 (నినాదం):** జగన్ అసెంబ్లీ కార్యకలా పాలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తే.. వైకాపా ఎమ్మెల్యేలు మాత్రం ఆయనకు తెలియకుండా రిజిస్టర్‌లో సంతకాలు చేయడం ఏంటని మాజీ మంత్రి యనమల నిలదీసారు. ఇదికేవలం జీతాల కోసమేనని అన్నారు. అలాగే ఆ పార్టీలో అంతర్గత విభేదాలను ప్రతిబింబిస్తోందని తెదేపా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ పరిణామాలు భవిష్యత్తులో వైకాపాలో చీలికకు దారితీయొచ్చని అభిప్రాయపడ్డారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజలు వారిని ఎన్నుకుంటే సమావేశాలను బహిష్కరించడాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 (4) ప్రకారం అనర్హత వేటు పడుతుందనే భయంతోనే వారు ఇలా చేస్తున్నట్లు సృష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

# రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు

**సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర**

**తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు**

**ఎపి ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు**

**రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం**

**ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు**

**మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు**



**అమరావతి, జనవరి8 (నినాదం):** రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగు సార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం' అని అని వైఎస్ జగన్ తెలిపారు. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణలో పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి. 777 అడుగుల నుంచే లెఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటు న్నారు. తెలంగాణలో లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణెళి ఆపరేట్ చేస్తోంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు. అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి ఉందని జగన్ ఎద్దేవా చేశారు. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్ట్‌ల పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవని వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల దిశగా నడిపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని కోరారు. మెడికల్ కాలేజీల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. కానీ లాభాలు మాత్రం ప్రైవేటు వాళ్లకే. ఇది స్కాం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు స్కాంలకు కాదేది అనర్హమని అన్నారు. ఇసుక.. లిక్కర్.. ఆఖరికి రేషన్ బియ్యంలోనూ స్కాంలేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 19 నెలల్లోనే స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలిపారు. ప్రజల నుంచి దోచుకోవడానికి దొడ్డిదారులు వెతుకుతున్నారని, ఛార్జీలు, టోల్‌లు, సెస్‌ల పేరుతో ఇష్టమొచ్చినట్లు జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు. బాదుడుతో సంపద సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో రాయలసీమలో ఉన్న ఏ ప్రాజెక్టునూ పూర్తిగా వాడుకోలేని పరిస్థితులు ఉండేవని, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు నింపలేకపోయారని తెలిపారు. ఎన్జీటి అభ్యంతరాల తర్వాత కేంద్రం నుంచి ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ మూడుసార్లు సమావేశమైతే రాష్ట్రం తరఫున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదని జగన్ తెలిపారు.

# నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

**రాజధానికి రాజ్యాంగంలో నిర్వచనం లేదు**

**సిఎం, మంత్రులు ఎక్కడుంటే అదే రాజధాని**

**రివర్ బేసిన్‌లో భవనాలు ఎలా నిర్మిస్తారు**

**అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు**



**అమరావతి, జనవరి8 (నినాదం):** రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్య లు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణ లోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరు ద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటిది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరా వతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే రాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభు త్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు. అసలు, నదీ పరివాహ ఓకంలో రాజధాని నిర్మాణం సరికాదు అన్నారు వైఎస్ జగన్.. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన.. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని నగరం నిర్మించాలనుకోవడం సరికాదని, రివర్ బేసిన్‌లో భవనం కట్టడానికే సాధారణంగా అనుమతి ఉండదని, అలాంటి ప్రాంతంలో మొత్తం నగర నిర్మాణం చేపట్టాలనుకోవడం ప్రమాదకరమైన, అవివేకమైన నిర్ణయం అని విమర్శించారు వైఎస్ జగన్. అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.. విజయవాడ, గుంటూరు నగరాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉందని, విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేని ప్రాంతమని, రోడ్లు, పవర్, వాటర్ కనీస అవసరాలే లేని చోట రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం..? అని ప్రశ్నించారు. ఇక, 'రివర్ బేసిన్‌లో భవనాల నిర్మాణానికే అనుమతులు ఉండవు.. అలాంటిది నగరం నిర్మిస్తామనడం సరికాదు' అంటూ జగన్ ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించారు.

# రైల్వేజోన్‌కి శంకుస్థాపనకు ఏడాది పూర్తి

**అయినా మొదలు కాని కార్యకలాపాలు**

**జివిఎంసి వద్ద ఏపీ లోక్‌సత్తా నేతల నిరసన**

**విశాఖపట్టణం, జనవరి8 (నినాదం):** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తా సౌత్ కోస్ట రైల్వే జోన్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఏడాది జనవరి 8 న శంకుస్థాపన చేసి నేటికి 12 నెలలు పూర్తి కావచ్చినా నేటికీ కేంద్ర రైల్వే శాఖ గెజిట్ విడుదల చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ఎపి లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుని నిరసిస్తూ ?. గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ? 2019 ఫిబ్రవరి లో కేంద్ర ప్రభుత్వం దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్) రైల్వే జోన్ ఏర్పాటు చేసిందని, 2020 లో రూ.170 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేసారన్నారు. 2025 జనవరి లో డిపిఆర్ ఆమోదిస్తూ, అదే నెల 8 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం జోన్ కార్యాలయంకి శంకుస్థాపన కూడా చేసారన్నారు. 2025 జూన్ 5 న జోన్ జిఎం గా సందీప్ మాధుర్ ని నియమించారని, విఎంఆర్డీఎ నిర్మించిన డెక్ బిల్డింగ్ లో 6,7, అంతస్థుల భవనాలు తీసుకొని సిద్ధం చేసారన్నారు. ఇంత జరిగినప్పటికీ నేటికీ రైల్వే జోన్ గెజిట్ విడుదల చేయకపోవడం శోచనీయం అన్నారు. గెజిట్ విడుదల చేయకపోతే ఉద్యోగుల సర్దుబాటు, జోన్ హద్దులు, పరిపాలనా వ్యవహారాలు ఎలా సాగుతాయని బాబ్జి ప్రశ్నించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లు ఇప్పటికే వెనకపడ్డాయని కేంద్ర మంత్రులు, రాష్ట్ర ఎంపిలు, గెజిట్ విడుదలకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడంలో విఫలమైయ్యారని ఆరోపించారు. విశాఖపట్నం రైల్వే జోన్ రాజు లేని రాజ్యంలా ఉందని, రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 8 లో జోన్ అంశం స్పష్టంగా ఉండికూడా 12 సంవత్సరాల్లో పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా నగర అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.మూర్తి, గొట్టాపు సుధీర్ ఐ.అనంతలక్ష్మి, రాజేశ్వరి, మోహంతి, తాట్రాజు రాజారావు, బోర రమేశ్, నాగరాజు, తుమ్మగంటి రామ్మోహనరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, అకేష్, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడిరట ఒక వంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001`2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడిరట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్‌ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

# రాయితీ రైతుకా? కంపెనీలకా?



## అన్నదాతకు అందని అంకెల దొంతర!

భారతదేశం లాంటి వ్యవసాయాధారిత దేశంలో 'రైతే రాజు' అన్న నినాదం కేవలం ఎన్నికల వేదికలకే పరిమితమవుతోంది. ప్రతి ఏటా బడ్జెట్ ప్రసంగాల్లోనో, కేబినెట్ భేటీల తర్వాతో వినిపించే 'రాయితీల' ప్రకటనలు వినడానికి వినసొంపుగానే ఉన్నా, క్షేత్రస్థాయిలో రైతు పరిస్థితి మాత్రం 'అరణ్య రోదన'గానే మిగిలిపోతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాబోయే రబీ సాగు కాలం కోసం ఎరువులపై 'పోషకాల ఆధారిత రాయితీ'ని భారీగా పెంచుతూ తీసుకున్న నిర్ణయం కూడా ఇందుకు మినహాయింపు ఏమీ కాదు. సుమారు 38 వేల కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా రైతుపై పైసా భారం పడకుండా చూశామని పాలకులు గంభీరంగా చెప్తున్నారు. కానీ, అసలు వాస్తవం ఏమిటంటే, ఈ వేల కోట్ల రూపాయల కేటాయింపులు రైతు పెట్టుబడిని తగ్గించడానికి కాకుండా, ఎరువుల కంపెనీల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి.

## గణాంకాల గారడీ.. అసలు నిజం ఇదీ!

ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ రబీ కాలంలో ప్రధానంగా డి-అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువుపై ఇచ్చే రాయితీని గత ఏడాది కంటే సుమారు 36 శాతం పెంచారు. టన్నుకు 21,911 రూపాయల నుండి ఏకంగా 29,805 రూపాయలకు ఈ మొత్తాన్ని పెంచారు. అలాగే భాస్వరం, గంధకం వంటి పోషకాలపై కూడా రాయితీ శాతాన్ని గణనీయంగా పెంచారు. అయితే, ఇక్కడ సామాన్యుడికి కలగని సందేహం ఏమిటంటే, రాయితీ ఇంత భారీగా పెరిగినప్పుడు రైతు కొనే బస్తా ధర కనీసం ఒక్క రూపాయి కూడా ఎందుకు తగ్గలేదు? ఇక్కడే అసలు 'గారడీ' దాగి ఉంది. అంతర్జాతీయ విపణిలో ఎరువుల ముడి సరుకుల ధరలు పెరిగినప్పుడు, ఆ భారం కంపెనీల మీద పడకుండా ప్రభుత్వం ఈ అదనపు రాయితీ మొత్తాన్ని కంపెనీలకే చెల్లిస్తుంది. అంటే రైతుకు గతంలో ఉన్న పాత ధరకే ఎరువులు దొరుకుతాయి తప్ప, అదనంగా ఒక్క రూపాయి కూడా లబ్ధి చేకూరదు.

## కంపెనీల కోసమే రాయితీ వరద?

ప్రభుత్వం ఇచ్చే ఈ భారీ రాయితీ సొమ్ము నేరుగా రైతుల చేతికి అందడం లేదు. ఇది తయారీ మరియు దిగుమతి సంస్థల ఖాతాల్లోకి చేరుతోంది. అంతర్జాతీయంగా ముడి చమురు లేదా వాయువు ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ కంపెనీలు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీని పెంచుకుంటూ పోతోంది. అంటే, ప్రభుత్వ ఖజానా నుండి విడుదలయ్యే నిధులు నేరుగా కార్పొరేట్ సంస్థల లాభాలను కాపాడుతున్నాయే తప్ప, సామాన్య రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లేదు. రైతుకు కావాల్సింది నాణ్యమైన ఎరువులు తక్కువ ధరకు దొరకడం. కానీ ప్రభుత్వం కేవలం కంపెనీల ఉత్పత్తి వ్యయానికి మరియు రైతు కొనే ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చడానికే ప్రాధాన్యత ఇస్తోంది. ఇది రైతుకు ఇచ్చే సాయం కాదు, కంపెనీలకు ఇచ్చే 'రక్షణ కవచం' మాత్రమే.

## పెట్టుబడి భారంతో కుదేలవుతున్న సాగు

ఈరోజుల్లో సాగు చేయడం అంటే అగ్నిపరీక్షే. కేవలం ఎరువుల ధర స్థిరంగా ఉంటే సరిపోదు. విత్తనాలు, పురుగుల మందులు, ఇంధన ధరలు మరియు పెరిగిన కూలీల ఖర్చులు రైతు నడ్డి విరుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఎరువుల ధరలు తగ్గితే రైతుకు కొంత ఊరట లభించేది. కానీ ప్రభుత్వం 'ధర పెరగకుండా ఆపడమే మా గొప్పతనం' అన్నట్లు వ్యవహరిస్తోంది. అంటే రైతుపై కొత్త భారం పడకుండా చూస్తున్నాం అని చెప్పే పాలకులు, ఉన్న భారాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం లేదు. సబ్సిడీ పెరిగిన ప్రతిసారీ ఆ సొమ్ము కంపెనీల ఖాతాలో పడటం వల్ల రైతుకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. ఈ ధోరణి వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరుగుతోంది తప్ప, వ్యవసాయం లాభసాటిగా మారడం లేదు.

## పంపిణీలో లోపాలు.. నల్లబజారు దందా?

రాయితీలు ఎన్ని ఇచ్చినా సాగు సమయంలో ఎరువుల కొరత అనేది శాపంగా మారుతోంది. ప్రభుత్వం కంపెనీలకు వేల కోట్లు చెల్లిస్తున్నా, సరైన సమయానికి రైతుకు ఎరువులు అందడం లేదు. కృత్రిమ కొరత సృష్టించి నల్లబజారులో బస్తాకు రెండు మూడు వందల రూపాయలు అదనంగా వసూలు చేయడం ప్రతి ఏటా జరుగుతున్న బహిరంగ రహస్యం. సబ్సిడీ ఎరువులు పక్కదారి పట్టి ఇతర పరిశ్రమలకు తరలిపోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రాయితీ పెంచడంపై చూపే శ్రద్ధను, సరఫరా గొలుసును క్రమబద్ధీకరించడంపై లేదా అక్రమ నిల్వలను అరికట్టడంపై పెట్టడం లేదు. దీనివల్ల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవ్వడమే కాకుండా రైతు మరింత కష్టాల్లోకి నెట్టబడుతున్నాడు.

## నేరుగా రైతు ఖాతాకే సాయం అందాలి

వంట గ్యాస్ రాయితీ తరహాలో, ఎరువుల రాయితీని కూడా నేరుగా రైతు ఖాతాలో వేస్తే (నగదు బదిలీ) ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని నిపుణులు ఎప్పటి నుండో మొత్తుకుంటున్నారు. అలా చేస్తే రైతు తనకు అవసరమైన ఎరువును, తనకు నచ్చిన బ్రాండ్‌ను మార్కెట్ ధరలో కొనుగోలు చేస్తాడు. దీనివల్ల కంపెనీల పెత్తనం తగ్గుతుంది, ప్రభుత్వం ఇచ్చే సాయం నేరుగా రైతుకే అందుతుంది. కానీ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా కంపెనీలకే ప్రాధాన్యత ఇస్తోంది. అలాగే కేవలం రసాయన ఎరువులకే కాకుండా, సేంద్రీయ ఎరువులకు కూడా ప్రోత్సాహం అందించి, భూసార పరీక్షల ఆధారంగా సాగును ప్రోత్సహించాలి. అప్పుడే నేల నిస్సారమవకుండా ఉంటుంది.
కేవలం అంకెల గారడీతో రైతులను నమ్మించడం మానుకోవాలి. ఎరువుల రాయితీ పెంపు అనేది ఒక తాత్కాలిక ఉపశమనం లేదా రాజకీయంగా మైలేజ్ పొందే ప్రయత్నం మాత్రమే. అన్నదాతకు కావాల్సింది ప్రభుత్వ ప్రకటనల్లో ఉండే భారీ లక్షల కోట్ల అంకెలు కాదు, తన పొలంలో తగ్గే పెట్టుబడి వ్యయం మరియు పండిన పంటకు గిట్టుబాటు ధర. "ధర పెరగకపోవడమే లాభం" అని ప్రభుత్వం సరిపెట్టుకోకుండా, "ధర తగ్గించి రైతును ఆదుకోవడమే లక్ష్యం"గా పనిచేయాలి. కంపెనీల సంక్షేమం కంటే సాగు చేసే రైతు సంక్షేమమే పరమావధిగా విధానాలు రూపొందించాలి. అప్పుడే "జై కిసాన్" అనే నినాదానికి గౌరవం లభిస్తుంది. పాలకుల గణాంకాల కంటే, రైతు కళ్లలో కనిపించే అసలైన ఆనందమే దేశ పురోగతికి నిజమైన కొలమానం కావాలి.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత



పూనె,జనవరి8 : ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికి గాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

## ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు

## ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత

న్యూఢిల్లీ : ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అదూర్ మరియు కోదూర్, తమిళనాడులోని చెన్నె, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. కో ల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ`ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్‌స్టలెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ`ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఇడి యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఇడి పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ పక్రియు బెదిరింపుగా అభివర్ణించారు. ఇది చట్ట అమలు సంస్థ కాదని, రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.



# గ్రీన్‌లాండ్ కోసం అవసరమైతే సైనిక చర్య

## మా వద్ద చాలా అప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా

వాషింగ్టన్ : గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుదవారం పేర్కొన్నారు . గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమని అధ్యక్షుడు భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్లడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు. వెనిజులా నేత నికోలస్ మదురోను సైనిక ఆపరేషన్ ద్వారా అమెరికా కస్టడీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి గ్రీన్‌లాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. గ్రీన్‌లాండ్ కావాలంటూ ట్రంప్ చేసిన ప్రకటన సంచలనంగా మారింది. దీనిపై 20 రోజుల్లో మాట్లాడతానంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వంలో గతంలో పనిచేసిన కేటీ మిల్లర్ 'త్వరలో ' అనే పోస్టు పెట్టడం కలకలం రేపుతున్నాయి. దీంతో ఈ ద్వీపాన్ని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. వ్యూహాత్మక, ఖనిజాలతో నిండి ఉన్న ఈ ఆర్కిటిక్ ద్వీపంపై హక్కు అక్కడి ప్రజలకే ఉంటుందని ప్రకటించాయి.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

## ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ బిల్లును సిద్ధం చేసిన అమెరికా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడిరచారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం`బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్`బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

## ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు పాక్ రక్షనమంత్రి ఖవాజా ప్రగల్భాలు


ఇస్లామాబాద్ :

ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడ లేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు.
గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల
అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026`2027 బడ్జెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడిరచాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్`17, జే`10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్`17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడిరచారు. ఒకవేళ జేఎఫ్`17ను 15 మిలియన్ డాలర్లు, జే`10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.






# సరస్వతి పుత్రుడు అందెశ్రీ




## ఆభిజాత్యాలను అధిగమించిన మహాకవి అందెశ్రీ : డా. గోరటి వెంకన్న



## జీవన తాత్త్విక ఋషి పుంగవులు అందెశ్రీ : ఆచార్య ఘంటా చక్రపాణి

## తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వ ప్రతీక అందెశ్రీ: ఆచార్య పిల్లలమర్రి రాములు

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో "అందెశ్రీ జీవితం, సాహిత్యం – సంవీక్షణం" అనే అంశం మీద రెండు రోజుల జాతీయ సదస్సును గురువారం ఉదయం ప్రారంభమైంది. మొదటగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అక్షర శిల్పి అందెశ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" అనే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని సభలోని వారందరు సామూహికంగా ఆలాపించారు.తెలుగు శాఖాధ్యక్షులు, సదస్సు సంచాలకులు ఆచార్య పిల్లలమర్రి రాములు ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించి సదస్సు లక్ష్యం తెలియజేశారు. అందెశ్రీ గొప్ప మానవతావాది, జాతీయవాది, సార్వజనీన – సార్వకాలిక కవితా ధర్మం గలవారని అన్నారు. అందెశ్రీలో మారుమ్రోగిన ఆ అందెల రవళి ఎవరిదో, పాము పడగపై పొదిగిన ఆ పాద ముద్రలు ఎవరివో అంటూ అందెశ్రీ పాటల ప్రాశస్త్యాన్ని కవితాత్మకంగా వివరించారు. తెలుగు నేలపై ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమాలలో గేయాలు చూపిన ప్రభావాన్ని, సామాజిక చైతన్యాన్ని, ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. బండి యాదగిరి, సుద్దాల హన్మంతు గేయ కవుల గొప్పతనాన్ని వివరించారు. "అందెశ్రీ ఆభిజాత్యాలను అధిగమించిన మహాకవి" అని తెలంగాణ రాష్ట్ర గౌరవ శాసన సభ మండలి సభ్యులు డా. గోరటి వెంకన్న పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అందెశ్రీ జీవితం, సాహిత్యం – సంవీక్షణం" అనే రెండురోజులు జాతీయ సదస్సుకు ఆయన విచ్చేసి కీలకోపన్యాసం చేశారు. అందెశ్రీ అంతర్ముఖీన కవి అని కొనియాడారు. మానవ జీవన గాథలతో మమేకమైన జీవితం అందెశ్రీది అని అన్నారు. అపర జ్ఞాని అని, బాసర అమ్మవారు, శంకర మహా రాజ్ స్వామి, బిరుదురాజు రామరాజు వారి శిష్యరికంలో సంప్రదాయ – సంస్కరణ కవిగా అందెశ్రీ ఎదిగిన క్రమాన్ని వివరించారు. అందెశ్రీ రాసిన "ఒకటే జననం /ఒకటే మరణం", "జన జాతరలో జయ గీతం/జన కేతనమై ఎగరాలి", "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం", "మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు" వంటి పాటలకు అందెశ్రీ గొంతుతో మధురంగా పాడి వినిపించారు. కొన్ని అపురూపమైన సంభాషణలను ఏకపాత్రాభినయం చేసి అందరిని అలరించారు. అందెశ్రీ జీవితాన్ని పరిచయం చేస్తూ, వారికి అందెశ్రీ మధ్యగల స్నేహ బంధాన్ని గుర్తుచేసుకొని కొంత భావోద్వేగానికి గురి అయ్యారు. "అక్షరానికి దూరం చేసిన వ్యవస్థ ఎందుకు ఏర్పడింది అందెశ్రీ జీవితంలో..." అనేకోణంలో సామాజిక విషయాలను తత్త్వ చింతనతో విశ్లేషణ చేస్తూ గద్దర్, నాజర్, వంగపండు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజా తదితరులలో గల భావజాల వ్యాప్తిని తెలియజేశారు."జీవన తాత్త్విక ఋషి పుంగవులు అందెశ్రీ" అని డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. అక్షరమే జ్ఞానం అనడం అందెశ్రీ విషయంలో తగదని అన్నారు. అక్షరం లేకున్నా మనిషిలో జ్ఞానం ఉంటుందని, ఎరుక ఉన్నవాడే జ్ఞానవంతుడని అన్నారు. పుట్టిన ఊరితో, మానవ జీవితాలతో, మానవ జాతి వృత్తులతో అపారమైన అనుబంధం అందెశ్రీ ఉందని అన్నారు. తనకున్న జ్ఞానాన్ని ఇతరులకు ప్రవచించిన బిక్షుకగాయకులే తాత్త్వికులు అని అన్నారు. చదువు లేకున్నా కీర్తి, యశస్సు గల బాలసంతులు, జంగములు, పంబాలవారు, దాసరులు ఎందరో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా దున్న ఇద్దాసును గుర్తు చేశారు. ఇలాంటివారికి ఏ విధమైన రాజకీయ సైద్ధాంతిక నేపథ్యం ఉండదని అన్నారు. అందెశ్రీ సాహిత్యానికి పునాది తాత్త్వికత. ఆయన లోకాన్ని మేల్కొలిపే కవిగా వెలుగొందారని అన్నారు. "అభ్యసనం లేకుండా పూర్వ జీవితానుభవాల ద్వారా సాధించినదే విద్య" (Un learn previous life experience) అని ప్రత్యేక పాఠ్యాంశ రూప కల్పనలను గూర్చి వివరించారు. అందెశ్రీ పాటలకున్న ఔన్నత్యాన్ని పాడి వినిపించారు. మనిషి, ప్రకృతి, దేవుడి మీద అందెశ్రీకి ఉన్న కవితాశక్తిని వర్ణించారు. దుఃఖాన్ని యుద్ధంలా మార్చుకుంటేనే విముక్తి కలుగుతుందని, ఆ విధంగా పాటను ఆయుధంగా మార్చుకున్న తెలంగాణ గేయ కవుల ప్రాశస్త్యాన్ని వివరించారు. గౌరవ అతిథులుగా ఆచార్య ఎం. టి. అన్సారి, ఆచార్య వి. కృష్ణ విచ్చేసి అందెశ్రీ గూర్చి, ఆయనతో గల అనుబంధాన్ని పంచుకున్నారు. ప్రారంభ సమావేశానికి మనోహరమైన, సుమధురమైన వాక్యాలతో డా. పి. విజయకుమార్ స్వాగతం పలికారు. ఆచార్య డి. విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు.వాకులమ్మ గానసభను దేవతా సుధాకర్ అత్యంత రసవత్తరంగా నిర్వహించారు.



మొదటి సమావేశానికి అధ్యక్షత వహించి "ప్రకృతి కవిగా అందెశ్రీ" అనే అంశం మీద ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు ప్రసంగించారు. ఈ సెషన్ లో అందెశ్రీతో బాల్య స్మృతులను గూర్చి అందెశ్రీ బాల్య మిత్రులు నాంపల్లి రాములు, అందెశ్రీతో ప్రపంచ యాత్రా స్మృతులను గూర్చి ఎర్ర సత్యనారాయణ, అందెశ్రీతో సాహిత్య స్మృతులను గూర్చి డా. బోనాల ప్రకాశ్, అందెశ్రీ సాహిత్యంలో ప్రాంతీయ అస్తిత్వం అనే అంశంపై డా. వెల్దండి శ్రీధర్, అందెశ్రీ కవిత్వం - అస్తిత్వ వేదన అనే అంశం మీద ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి ప్రసంగించారు.



రెండవ సమావేశానికి అధ్యక్షత వహించి పద్య కవిగా అందెశ్రీ అనే అంశం మీద ఆచార్య ఎం. గోనా నాయక్ ప్రసంగించారు. ఈ సెషన్ లో అందెశ్రీ కవిత్వం - దళిత స్పృహ అనే అంశం మీద ఆచార్య పి. కనకయ్య, ఈ సెషన్ లో అందెశ్రీ కవితా శిల్పం అనే అంశం మీద డా. బి. భుజంగ రెడ్డి, ప్రకృతి చెక్కిన కవన శిల్పం - అందెశ్రీ అనే అంశం మీద సుప్పని సత్యానా రాయణ ప్రసంగించారు.




## మార్కెట్

### భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు.. 9 లక్షల కోట్లు ఆవిరి

భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం నాలుగోరోజు కూడా వరుసగా నష్టాలు చవిచూశాయి. గురువారం సెన్సెక్స్ 780.18 పాయింట్ల వరకు నష్టపోయింది. నిఫ్టీ 263.90 పాయింట్లు నష్టపోయింది. సెన్సెక్స్ 780.18 పాయింట్ల (0.92 శాతం) నష్టంతో 84,180.96 వద్ద ముగియా, నిఫ్టీ 263.90 పాయింట్లు (1 శాతం) నష్టపోయి 25,876.85 వద్ద ముగిసింది. గడిచిన నాలుగు రోజుల్లో మొత్తంగా 1,500 పాయింట్లు (1.7 శాతం) నష్టపోయిన సెన్సెక్స్.. రూ.9.19 లక్షల కోట్ల నష్టాల్ని మిగిల్చింది. దీంతో ప్రస్తుత భారత కంపెనీల విలువ రూ.472 లక్షల కోట్లకు దిగజారింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు ఆపకుంటే.. ఇండియాపై 500 శాతం పన్నులు విధిస్తామనే ట్రంప్ హెచ్చరికలతో మార్కెట్లు భారీ నష్టాల్ని చవిచూడాల్సి వచ్చింది. అలాగే విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు పాల్పడటం, వెనెజువెలా సంక్షోభం వంటి అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు కూడా మార్కెట్ నష్టాలకు కారణాలుగా మారాయి. సెన్సెక్స్ నష్టాలతోనే ప్రారంభమైంది. ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఒకదశలో సెన్సెక్స్ 800 పాయింట్ల వరకు నష్టపోయింది. ఇక డాలర్ తో రూపాయి మారకం విలువ 89.95గా ఉంది. దేశీయ సంస్థల్లో ఐసీఐసీఐ, బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్, బీఈఎల్ వంటి సంస్థలు మినహా మిగిలిన సంస్థలు నష్టాల బాటలోనే ముగిశాయి.

## 75%శాతం సంపాదనను ఇచ్చేస్తా

### : కుమారుడి మరణం వేళ వేదాంతా ఛైర్మన్ పునరుద్ఘాటన



బిలియనీర్, గనుల రంగ దిగ్గజ సంస్థ వేదాంతా అధిపతి అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేశ్ అగర్వాల్ (49) హఠాత్తుగా మృతి చెందిన సంగతి తెలిసిందే కుమారుడి మరణంతో తన జీవితంలో చీకట్లు కమ్మాయని అనిల్ ఎక్స్ వేదికగా భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. అలాగే తమ సంపాదనలో 75 శాతాన్ని సమాజానికి ఇచ్చేస్తానని పునరుద్ఘాటించారు. "కుమారుడు అగ్నివేశ్ ఎంతో త్వరగా మమ్మల్ని విడిచివెళ్లిపోయాడు. అతడి వయసు 49 ఏళ్లే. భవిష్యత్తు గురించి ఎన్నో కలలుండేవి. అమెరికాలో జరిగిన స్కీయింగ్ ప్రమాదంలో గాయపడిన అగ్నివేశ్, ఆసుపత్రిలో కోలుకుంటున్న సమయంలో కార్డియాక్ అరెస్ట్ కావడంతో మమ్మల్ని విడిచివెళ్లిపోయాడు. జీవితంలో ఎన్ని విజయాలు సాధించినా.. ఎంతో ఒదిగి ఉండేవాడు. ఒక ఫ్రెండ్‌లా నా వెంటే ఉండేవాడు. దేశం స్వావలంబన దిశగా పయనిస్తోందని బలంగా నమ్మేవాడు. మా సంపాదనలో 75 శాతం సమాజానికి తిరిగిస్తానని అగ్నికి వాగ్దానం చేశాను. ఆ వాగ్దానాన్ని మరోసారి పునరుద్ఘాటిస్తున్నాను. అయితే, నువ్వు లేకుండా ఈ దారిలో ఎలా నడవాలో నాకు తెలియడం లేదు. కానీ నీ ఆలోచనల్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను'' అని రాసుకొచ్చారు. అనిల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియ ఉన్నారు. ఆమె వేదాంతా లిమిటెడ్ బోర్డు మెంబర్. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వేదాంతా అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు అగ్నివేశ్ ఛైర్మన్. అనిల్ అగర్వాల్ నికర సంపద 330 కోట్ల డాలర్లు.

**ప్రధాని మోదీ సంతాపం..**

అగ్నివేశ్ అకాల మరణంపై ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ క్లిష్ట సమయంలో భగవంతుడు మీ కుటుంబానికి ధైర్యమివ్వాలని ప్రార్థిస్తున్నానంటూ అనిల్ అగర్వాల్ పోస్టుపై స్పందించారు.

## మైక్రోసాఫ్ట్‌లో 22వేల మందికి లేఆఫ్‌లంటూ వార్తలు




కృత్రిమ మేధ వినియోగం వేళ దిగ్గజ కంపెనీల్లో లేఆఫ్‌లు గత కొంతకాలంగా టెక్ రంగాన్ని కుదిపేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ మైక్రోసాఫ్ట్‌లో మరోసారి భారీఎత్తున తొలగింపులంటూ ఓ నివేదిక రావడం గందరగోళానికి గురిచేసింది. జనవరిలో దాదాపు 22వేల మందికి కంపెనీ ఉద్వాసన పలకనుందన్న వార్త ఉద్యోగుల్లో ఆందోళనకు దారితీసింది. దీంతో ఈ ప్రచారంపై కంపెనీ స్పందిస్తూ.. అవన్నీ నిరాధార వార్తలని స్పష్టం చేసింది. అసలేం జరిగిందంటే..? టిప్‌ర్యాంక్స్(రీసెర్చ్ అండ్ అనాలసిస్ కంపెనీ) నివేదికతో ఈ ప్రచారం మొదలైంది. ఈ ఏడాది జనవరిలో మైక్రోసాఫ్ట్ 11వేల నుంచి 22వేల మంది ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇవ్వాలని భావిస్తున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. అజ్యూర్ క్లౌడ్ సర్వీసెస్, ఎక్స్‌బాక్స్, గ్లోబల్ సేల్స్ ఆపరేషన్స్ వంటి విభాగాల్లో ఈ కోతలు ఉండొచ్చని తెలిపింది. ఖర్చులు పెరగడం, కృత్రిమ మేధలో పెట్టుబడులు వంటి కారణాలతో ఈ తొలగింపులు చేపట్టాలని మైక్రోసాఫ్ట్ యోచిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. దీంతో ఈ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే మైక్రోసాఫ్ట్ చీఫ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ ఫ్రాంక్ ఎక్స్ షా సోషల్ మీడియాలో స్పందించారు. "ఇవన్నీ 100శాతం నిరాధార వార్తలే. ఉద్యోగుల కోత అవాస్తవం'' అని వెల్లడించారు. అంతకుముందు విండోస్ సెంట్రల్ ఎడిటర్ జెజ్ కార్డన్ స్పందిస్తూ.. లేఆఫ్‌ల సమాచారం తప్పని తెలిపారు. అయితే, దీనిపై కంపెనీ తరఫున మైక్రోసాఫ్ట్ అధికారిక ప్రకటన ఏదీ విడుదల చేయలేదు. గతేడాది జులైలో మైక్రోసాఫ్ట్ భారీ సంఖ్యలో తొలగింపులు చేపట్టిన సంగతి తెలిసిందే. దాదాపు 9వేల మందికి లేఆఫ్ నోటీసులు ఇచ్చింది. అప్పట్లో దీనిపై ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ మాట్లాడుతూ.. కంపెనీ దీర్ఘకాల ప్రణాళికలో భాగంగా ఈ కోతలు తప్పలేదని పేర్కొన్నారు. ఆ లేఆఫ్‌ల సమయంలోనే పలు గేమ్ ప్రాజెక్టులను కంపెనీ రద్దు చేసుకుంది. కొన్ని స్టూడియోలను మూసేసింది. మరోవైపు గతేడాది జులై నాటికి మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 4 ట్రిలియన్ల మార్క్‌ను తాకడం గమనార్హం.

## అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు
# సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగం



**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**అల్వాల్, జనవరి 8 ( నినాదం):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రులకు మంజూరైన చెక్కులను తమ చేతుల మీదుగా అందజేశారు. లబ్ధిదారులైన జహీదా బేగం గారికి రూ. 33,000/-సుమాయా బేగం గారికి రూ. 24,000/-విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# రక్తదానం- మరొకరికి ప్రాణదానం : వడ్డె భీమరాజు




**కొడంగల్, జనవరి 08(నినాదం):** రక్తదానం చేయడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వేరొకరి ప్రాణాలను రక్షించిన వారవుతారని కొడంగల్ బిసి సంక్షమ సంఘం అధ్యక్షుడు వడ్డె భీమరాజు అన్నారు. ఓగురువారం ఆయన జన్మదిన సందర్భంగా విబిఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేసిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.తన జన్మదినం సందర్భంగా ప్రతి యేటా రక్త దానం చేయడానికి పూనుకున్నట్లు,గత రెండు ఏళ్ళ నుంచి కొనసాగిస్తున్నట్లు ఆయన అన్నారు. రక్తదానం చేయడంతో రక్తం అవసరమైన అత్యవసర పరిస్థితుల్లో మనం అందించిన రక్తం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.రక్తదానం చేయడం లో యువకులు ముందుండాలని సూచించారు.ఈకార్యక్రమంలో వైద్యులు వజిహ తజిన్, స్టాఫ్ నర్స్ మంజుల, లక్ష్మక్క ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మణ్, శ్రీనివాస్ బీరప్ప, రక్తదానంలో పాల్గొన్న అభ్యర్థుల పేర్లు భీమరాజు, అభిజిత్, పులిందర్ గౌడ్, రవి, వెంకటేష్, శ్రీనివాస్,మాసాని వెంకటయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేసి ప్రతి కాలనీలో ప్రచారం చేస్తున్న జీడిమెట్ల పోలీసులు

**సంక్రాంతి పండగకు ఊరెళ్లే ప్రజలు సమాచారాన్ని పోలీస్ స్టేషన్కు అందించాలి**

**విలువైన వస్తువులను భద్రంగా దాచి పెట్టుకోవాలి**

**ప్రజలకు అవగాహన కల్పించేందుకు పబ్లిక్ సిస్టం ఏర్పాటుతో కాలనీలలో ప్రచారం**



**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం) :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరు వెళ్లే ప్రజలు తమ ఇళ్లను తాళాలు వేసి వెళ్లే సందర్భాలు ఎక్కువగా ఉంటాయి. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉండటంతో, దొంగతనాలను నివారించేందుకు జీడిమెట్ల పోలీసు స్టేషన్ సీఐ గడ్డం మల్లేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేసి ఆటో ద్వారా ప్రతి కాలనీకి తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ప్రజలు ఊరికి వెళ్లే ముందు తమ ఇళ్ల తాళాలు సరిగా వేసుకోవాలని, విలువైన వస్తువులు భద్రంగా ఉంచాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ అబశ్రీశ్రీకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పిస్తున్నారు. జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిదిలో రాత్రివేళల్లో పహారా పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టామని తెలిపారు. ప్రజలు ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా జీడిమెట్ల పోలీస్ సిబ్బంది ముందస్తు చర్యలతో దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నారు.

# జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**జవహర్ నగర్, జనవరి 8 (నినాదం) :** ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడ పరిధిలోని పి ఎస్ రావు నగర్ ప్రాంతంలో పగడాల లేలందర్ నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఈనెల 7న ఇంటి నుండి బయటకు వెళ్లిన లేలందర్ (38) ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అతని అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ



**వికారాబాద్, జనవరి 8(నినాదం ):** వికా టరాబాద్ జిల్లా పరిధిలోని నవాబ టు పేట మండలం పులుమామిడి గ్రామానికి చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య చేరుకుని అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్, ఎంపీటీసి పుల్లగూర్ల భీంరెడ్డిని గురువారం పరామర్శించారు. కొంతకాలంగా భీంరెడ్డి అనారోగ్య కారణాలతో ఇంట్లోనే చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి యోగక్షమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో చర్చించారు. మెరుగైన వైద్యం అందించాలని, ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో చురుగ్గా పాల్గొన్న భీమ్ రెడ్డి త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## మీ సమస్య.. మా బాధ్యత..
# ప్రజలతో - ప్రజల కోసం

**సీతారాం దూళిపాళ్ల**




**రాజేంద్రనగర్ జనవరి 8 (నినాదం) :** మీ సమస్య మా బాధ్యత ప్రజలతో ప్రజల కోసం అని మణికొండ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు సీ తా రాం ద ూ ళి పా ళ్ల అన్నారు. గురువారం భారత రాష్ట్ర సమితి నాయకులు క్రిజా ఎంక్లేవ్, హ్యాపీ హోం కాలనీ పరిసర ప్రాంత ప్రజల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి పలు సమస్యల గురించి తెలుసుకున్నారు. మురుగు నీటి పారుదల పైపులు, త్రాగు నీళ్ల పైపు లైన్లు ప్రజా అవసరాలు తీర్చే పనులు ప్రభుత్వ ఖర్చుతో చేయ వలసి ఉండగా కొంతమంది స్థానిక నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలియజేశారు. డబ్బులు ఇవ్వని వారిని వేదించడం జరుగుతుందన్నారు. అల్కాపూర్ రోడ్ లో డాలర్ హిల్స్ క్రిజా కాలనీ వైపు ఉండే నివసితులకు మంచి నీటి సరఫరా లైను మురుగు నీటి సరఫరా లైన్లు లేని కారణంగా తరచూ రోడ్డు తవడంతో అవతల పక్కనుండి కనెక్షన్ తీసుకోవలసి వస్తుందని తెలియజేశారు. అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు గురించి గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందించలేదు అన్నారు.త్రాగు నీరు అర్ధరాత్రి సరఫరా చేయడం వలన స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , రాత్రి సరఫరాకు బదులు ఉదయం వదిలితే బాగుంటుందనీ వారు కోరారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, షేక్ ఆరిఫ్, సుమనళిని, బిందు, కృపాకర్, ఆశ్ఫాక్ అలీ, బాలాజీ, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు.. కేసీఆర్

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, జనవరి8 (నినాదం):** జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో నిర్వహించిన "బాచుపల్లి 2 బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషను ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబ సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు, పెద్దలు కేసీఆర్ అని అన్నారు. ప్రైవేట్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని సదుపాయాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేసి దేశంలోనే మరెక్కడా లేనివిధంగా విశాలవంతమైన డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను ఇచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని వారంతా ఐకమత్యంగా ఉండి ఆదర్శవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంగా బాచుపల్లిని అభివృద్ధి పరచాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయడంతో పాటు అక్కడే నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.బాచుపల్లి 2 బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ నూతన కమిటీ చైర్ పర్సన్ - మహమ్మద్ ఫర్జానా సలీం, ఉపాధ్యక్షులు - దమయంతి బిపిన్, ప్రధాన కార్యదర్శి ఎం . కేజియా రాజు, కోశాధికారి షేక్ అజ్మీరి అహ్మద్.ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత,రాఘవేంద్రరావు, రవి కిరణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ నాయకులు సాంబశివరెడ్డి, బైండ్ల నగేష్,ప్రదీప్, మల్లేష్, బిక్షపతి, ముత్యాలు, జస్వంత్, యాదగిరి, బొబ్బ శ్రీనివాస్, జలగం చంద్రయ్య,విద్య సాగర్, ఎండీ.సలీం, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు నర్మదా, స్వర్ణకుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్‌లో విద్యుత్
# సమస్యలు పరిష్కరించండి

**నెమలి అనిల్ కుమార్**



**కాప్రా, జనవరి8 (నినాదం) :**నాచారం సర్కిల్ మల్లా పూర్ డివిజన్ లోని విద్యుత్ సమస్యలు పరిష్కరించండి నెమలి అనిల్ కుమార్ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ విజయ తో కలిసిపర్య టించారు. మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పలు బస్తీలు, కాలనీలలో పర్యటించి అధికారులకు సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పంచించిన అధికారులు అతిత్వరలో పనులను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కాప్రా, జనవరి 8 (నినాదం) :** నాచారం సర్కిల్ నాచారం డివిజన్ లో 86 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. 33 లక్షల రూపాయలతో సాయి నగర్ చౌరస్తాలో కాంక్రీట్ పలాజో ఈస్ట్ గేట్ వరకు సాయి నగర్ కమ్యూనిటీ హాల్ వరకు నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 53 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని వీధి నెంబర్ 3,4,5,7 లలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్లకు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కార్పొరేటర్ కు సాయి నగర్ శ్రీ రాఘవేంద్ర నగర్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈఈ రమేష్ బాబు డిఈ ఉమామహేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి



**హైదరాబాద్, జనవరి 8 (నినాదం) :**హైదరాబాద్ చుడీబజార్‌లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎం) నిల్వ చేసే గోదాంను గురువారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం అమలులో ఉన్న కట్టుదిట్టమైన భద్రతా చర్యలు, 24 గంటల నిఘా వ్యవస్థ, సరైన వెంటిలేషన్ ఏర్పాట్లు, అలాగే ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పాటిస్తున్న నిబంధనలను సమీక్షించారు. అదేవిధంగా అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా, పవర్ బ్యాకప్ వ్యవస్థలను పరిశీలించారు.

# వీఎన్ఆర్ కాలేజ్ పార్క్ స్థలాన్ని కాపాడి ప్రజా వినియోగంలోకి తేవాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్, బాచుపల్లి తహసీల్దార్లకు ఫిర్యాదు : ఆకుల సతీష్**





**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి నందు సర్వే నెంబరు 142, 143, 144 నందు సుమారు 3 ఎకరాల వీఎన్నార్ పార్క్ స్థలం అక్రమార్కులకు హస్తగతమైందని ఆకుల సతీష్ ఆయన బృందం అధికారుల ఫిర్యాదు చేశారు. గత ప్రగతి నగర్ గ్రామపంచాయతీ సమయం నుంచి అభివృద్ధి చేయగా నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం కోట్ల రూపాయలు వెచ్చించి పార్కుగా అభివృద్ధి చేశారు. కానీ 2023 సెప్టెంబర్ 15వ తేదీన సీలింగ్ భూమి కాదు మా పట్ట భూమిని స్పీడు విద్యుత్ సంస్థ రాత్రికి రాత్రే పార్కు మొత్తం కబ్జా చేసుకుని పెన్సింగ్ వేయడమే కాకుండా ఈ స్థలంలో షాపుల నిర్మాణం, అనుమతుల కోసం ప్రయత్నం చేస్తున్న తరుణంలో సీలింగ్ భూమి పార్కుగా రూపాంతరం చెందింది. పార్కు స్థలాన్ని కాపాడాలని దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించడమే కాకుండా ఏడి సర్వే చేసి రక్షించడానికి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కు, బాచుపల్లి తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 1973 ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో భాగంగా సర్వే నెంబరు 142, 143, 144 బాచుపల్లి వివిఆర్ కాలేజ్ పక్క స్థలంలో సీలింగ్ భూమి ప్రభుత్వానికి 16 వేల గజాలు రావడం జరిగింది. సీలింగ్ భూమి కానీ మిగతా స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకొని, పార్క్ గా ఉన్న స్థలం కూడా మాదే అని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఆర్డీవో తప్పుడు ఉత్తర్వులను సర్వే రిపోర్ట్ ఆధారంగా పార్కు స్థలాన్ని అప్పటి బీఆర్ఎస్ మేయర్ భర్త, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో రాత్రి స్థలాన్ని కబ్జా చేసి స్పీడ్ విద్యుత్ సంస్థ పెన్సింగ్ వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిపై గతంలోనే కలెక్టర్ కు, ప్రభుత్వానికి చెందిన పార్క్ స్థలం సీలింగ్ భూమిని మళ్లీ రికార్డులు పరిశీలించి సర్వే చేసి సీలింగ్ భూమి వివిఆర్ పార్క్ స్థలాన్ని కాపాడాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై హైడ్రాకు కూడా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశామని, ప్రస్తుత కమిషనర్ ఈ పార్క్ స్థలంలో స్పీడ్ విద్యుత్ సంస్థ చెట్లను నరికి వేయడమే కాకుండా షాపులో ఏర్పాటు చేయడానికి కూడా సహకరిస్తున్నారని, అంతే కాకుండా నిజాంపేట్ మేయర్ భర్త సహకారంతో ఇంటి నెంబర్ తీసుకోవడానికి అనుమతులు ప్రయత్నం చేస్తున్నట్లు వాపోయారు. ధర్మంలో సీలింగ్ భూమి పార్క్ స్థలాన్ని సర్వే చేసి గుర్తించడమే కాకుండా, పార్కును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో అరుణ్ ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది

**బీఆర్ఎస్ నేతల హామీ**





**వికారాబాద్, జనవరి 8(నినాదం):** ఇటీవల సర్పంచ్ లుగా విజయం సాధించిన వారందరు గ్రామాల అభ్యున్నతికీ కంకణ బద్ధులై సాగాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ లు అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం లోని ఆయా గ్రామాల సర్పంచ్ లకు పార్టీ తరపున ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన వారందరు రెట్టింపు ఉత్సహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ పదవి సమర్ధవంతమైన పదవని వారులేకుండా గ్రామంలో ఏ కార్యక్రమం జరగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ ఎప్పుడూ ఉంటుందో, ఎప్పుడూ పోతుందో తెలియని పరిస్థితి కొనసాగుతోందని అన్నారు. అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రోజు జనరేటర్ పెట్టుకునే దుస్థితి లో ప్రభుత్వం ఉందని వారు ఎద్దేవా చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో 24 గంటలు కరెంటు ఉండేదని వారు గుర్తు చేశారు. గ్రామాల్లో కేసిఆర్ అమలుచేసిన పనులు ప్రజలు గుర్తుపెట్టుకున్నారని ఈ నేపథ్యంలో మీకు తప్పకుండా ప్రజల సహకారం ఉంటుందని అన్నారు. ప్రజాదారణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులు పెడితే ఎవరు భయపడవద్దని అండగా పార్టీ ఉంటుందని వారు అన్నారు. కక్షసాధించే చర్యలకు పాల్పడుతున్నారని వారి పేర్లు పింక్ బుక్ లో వ్రాసుకోవాలని సూచించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి అక్రమ కేసులు పెట్టలేదని అన్నారు. ఈలాంటి తప్పుడు కేసులకు పూనుకుంటే నేటి మేటి నాయకులు ప్రజల్లో ఉండేవారు కాదని అన్నారు. కొత్తగా గెలిచిన సర్పంచ్ లకు ప్రభుత్వం నిధులను అడ్డుకుంటే పార్టీ ద్రుష్టికి తీసుకురావాలని చెప్పారు పార్టీ మీకు అండగా ఉంటుంది ఎవరు అధైర్యపడద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బి సీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో సిద్దిపేట ఆదర్శం.. పది ఫలితాల్లో కూడా ఆదర్శంగా నిలవాలి

**మీ పిల్లల భవిష్యత్**
**ఈ పది నుండే ప్రారంభం అవుతుంది**

**మంచి మార్కుల కోసం డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపిస్తున్న...**

**మీ కుటుంబ సభ్యునిగా, నా బాధ్యత గా మీ బిడ్డ చదువు గురించి నా ప్రయత్నం నేను చేస్తున్న**

**సిద్దిపేటలోని పది విద్యార్థుల తల్లి తండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట జనవరి 8,(నినాదం):** నేను మీకు ఉత్తరం పంపిన వచ్చిందా.. పది నుండే మీ పిల్లల భవిష్యత్ ప్రారంభం అవుతుందని మార్చ్ నెలలో ప్రారంభం అయ్యో 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో లో మీ పిల్లలను చదివించెందుకు కొన్ని విషయాలను మీతో పంచుకోవడానికి ఇదే సరైన సందర్భంగా భావిస్తున్నానని పదవ తరగతి విద్యార్థుల తల్లి తండ్రులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కాన్ఫరెన్స్ నిర్వహించారు. మరి కొద్ది రోజుల్లోనే మీ పిల్లలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారు. వారి చదువులో ఇది అత్యంత కీలకమైన ఘట్టం. ఇది మంచి మార్కులతో గట్టెక్కితేనే ఉన్నత చదువుల దిశగా ముందడుగు వేసే అవకాశం ఉంటుందని, లేదంటే మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి, మీ పిల్లల చదువుకు ఎలాంటి అర్థం ఉండదని చెప్పారు... మీ పిల్లలు తమ చదువుల్లో విజయం సాదించాక మీరు ఇచ్చే అభినందన కన్నా మీ పిల్లలు పరీక్షలు వ్రాసే ముందు మీరు తీసుకొనే ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమని వారితో చెప్పారు. అందుకే వార్షిక పరీక్షలు ముగిసేదాకా పిల్లలపై దృష్టి పెట్టాలని సూచించారు.. ముఖ్యంగా సెల్ ఫోన్లకు దూరంగా ఉంచండి. విందులు, వినోదాలు, ఫంక్షన్లు, సినిమాలు, టీవీల జోలికి వెళ్లకుండా చూడండి. వ్యవసాయ పనులకు, మీ ఇంటికి సంబంధించిన పనులను కూడా చెప్పవద్దని కోరుతున్నానన్నారు. మీ పిల్లల ఆశయాలకు మధ్య వారధిగా నేను నిలవాలని గత కొన్ని ఏళ్లుగా మన సిద్దిపేట నియోజకవర్గంలో చదివిన పదో తరగతి విద్యార్థులంతా అత్యధిక మార్కులు సాధిస్తున్నారని చెప్పారు... నూటికి నూరు శాతం పాసవుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.. ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ విద్యాసంస్థలోనూ 169 మంది సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు సీట్లు సాధించడం గర్వకారణం.అదేవిదంగా ఎంతో మంది మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు సాదించారు డాక్టర్ లు గా ఇంజనీర్ లుగా ఎదిగారు.మీ పిల్లలు మంచి మార్కులతో పాస్ కావలనేదే నా ఆకాంక్ష . నా వంతుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులతో పాటు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నాను. జిల్లా విద్యాధికారి నుండి మీ పిల్లలకు చదువు చెప్పే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కూడా సమీక్షలు నిర్వహిస్తున్నాను. స్కూళ్లలో డిజిటల్ స్టడీ, మోడల్ టాయిలెట్స్ వంటి మంచి సౌకర్యాలు కల్పించడం జరిగింది. మీ బిడ్డకు మార్కులు పెరగడం కోసం నేను మీ పిల్లలకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలు అందిస్తున్నాను. దీనితో ప్రతీ సబ్జెక్టుపై అవగాహన కల్పిస్తున్నాం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచిన మన సిద్దిపేట నియోజకవర్గ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో కూడా ఆదర్శంగా నిలవాలనేదే నా తాపత్రయం. అందుకే ప్రజాప్రతినిధిగా, మీ కుటుంబంలో ఒకడిగా నా వంతు ప్రయత్నం నేను చేస్తున్నాను. మీరు కూడా మీ పిల్లలను బాగా చదివించండి. చదువుతోపాటు చేతిరాత చక్కగా ఉండేలా చూడండి. ఇక మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని చెప్పారు.. మళ్ళీ మధ్యలో మీతో మీ పిల్లలతో మాట్లాడుతానని, ఒక్కో విద్యార్థికి ప్రత్యేకంగా టీచర్ ను ఏర్పాటు చేసానని, అదేవిధంగా గ్రామ సర్పంచ్ లను కుడా మీ ఇంటికి రమ్మని చూడమని చెప్పానన్నారు.. ఇలా నా వంతు ప్రయత్నం నేను చేస్తున్న మీరు కూడా మీ పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపిందే బీజేపీ

**అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని కోరుతూ, కేంద్రానికి లేఖ రాసింది నేను**
**కేసీఆర్ పాలనలో ఏపీ ప్రభుత్వం అక్రమంగా సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించింది**
**బేసిన్లు లేవ్... బేషజాల్లేవ్ అని మాట్లాడింది నిజం కాదా..**
**కేసీఆర్ తెలంగాణకు చేసిన నీళ్ల ద్రోహాన్ని ఎండగడుతూ, ఉద్యమాలు చేసింది బీజేపీ**
**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, జనవరి 8(నినాదం)**

కేసిఆర్ సీఎం అయిన కొత్తలో తెలంగాణకు కేసీఆర్ అనే అణుబాంబు ఉంది. నీ ఆటలు సాగవ్.'అని డాంబికాలు పలికిండు ఇప్పుడు,అవన్నీ పిట్టల దొర మాటలేనని తేలిపోయింది.అని కేంద్ర మంత్రి సంజయ్ అన్నారు. గురువారం రోజున శుభం గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంజయ్ మాట్లాడుతూ, అప్పుడు చంద్రబాబు ను బెదిరించిన కేసిఆర్,ఏపీ ప్రభుత్వానికి అమ్ముడుపోయి కృష్ణా జలాలను తాకట్టు పెట్టిండు, క్రిష్ణా జలాల్లో తెలంగాణకు 575 టీఎంసీల వాటా రావాల్సి ఉంటే. 299 టీఎంసీ లకే ఒప్పుకుని సంతకం చేసి దక్షిణ తెలంగాణకు తీరని ద్రోహం చేసిన మోసగాడు కేసీఆర్ అన్నారు.ఏపీకి అమ్ముడపోయి అపెక్స్ కౌన్సిల్ సాక్షిగా 299 టీఎంసీల నీళ్లు చాలని చేసిన సంతకాల ఒప్పందాన్ని మొట్టమొదట బయటపెట్టిందే బండి సంజయ్ అన్నారు.ఇదిగో సాక్ష్యం .ఆ కాపీ చూపించిన కేంద్ర మంత్రి,ఎవరిని అడిగి 299 టీఎంసీల నీళ్లు చాలని ఒప్పుకున్నారు. అదేమైనా కేసీఆర్ జాగీరా, ఇప్పటికీ నోరు మెదపని మూర్ఖుడని మండిపడ్డా సంజయ్, అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంవల్ల క్రిష్ణా నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగు తోందంటూ కేంద్రం అనేకసార్లు హెచ్చరించింది. ఆయన పట్టించుకోని అప్పటి ప్రభుత్వం.నీళ్ల విషయంలో పాలకుల తప్పిదాలను సరిదిద్దడానికి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసింది. నిజం కాదా.

కేసీఆర్ పాలనలో ఏపీ ప్రభుత్వం అక్రమంగా సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించింది నిజం కాదా,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పత్రికల్లో, టీవీల్లో పెద్ద ఎత్తున వార్తలు వచ్చినా పట్టించుకోని మూర్ఖుడు కేసీఆర్ అని ఏపీ ప్రభుత్వదం ఒప్పందానికి మించి 38 టీఎంసీల నీళ్లను అదనంగా వాడుకుందని మొత్తుకున్నా ఫాంహౌజ్ కే పరిమితమై పట్టించుకోని కేసిఆర్ సమాధానం చెప్పాలన్నారు.కేసీఆర్ చేసిన రీడిజైన్లన్నీ రివర్స్ నయ్ అని పత్రికలు రాసినా పట్టించుకోలే తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మొత్తుకున్న వినని నాయకుడు కేసీఆర్అ ప్పటి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో ప్రగతి భవన్ లో మీటింగ్ పెట్టుకుని 'బేసిన్లు లేవ్... బేషజాల్లేవ్' అని మాట్లాడింది నిజం కాదా, రాయలసీమకు అవసరమైనన్ని నీళ్లను తరలించేందుకు సిద్ధమని ఒప్పుకొని

నాటి మంత్రి రోజా గులాబీ రేకులతో స్వాగతం పలికితే వెళ్లి రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని కేసీఆర్ అన్నారు.

నీళ్ల విషయంలో తెలంగాణ విలన్ గా మారిన కేసీఆర్,.రోజా పెట్టిన రొయ్యల పులుసు, గులాబీ రేకుల స్వాగతంతో ఖుషీ అయ్యి ఏపీకి పెద్దన్నగా మారతానని డాంబికాలు పలకకి గొప్పలు చెప్పిన కేసీఆర్ తెలంగాణకు చేసిన నీళ్ల ద్రోహాన్ని ఎండగడుతూ, అడుగడుగునా ఉద్యమాలు చేసింది బీజేపీపార్టీ అన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష హోదాలో అనేకసార్లు కేసీఆర్ కు లేఖలు రాసి హెచ్చరించిన ఫలితం లేదన్నారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని ఉద్యమాలు చేసిన జల్ శక్తి శాఖలో అడ్వయిజర్ గా ఉన్న వెదిరె శ్రీరాంకు హ్యాట్సాఫ్.చెప్పారు.ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకూడదని నిరంతరం తపన పడ్డా శ్రీరామ్, కేసీఆర్ చేస్తున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు నా దృష్టికి తెచ్చారు.కేసీఆర్ పట్టించుకోకపోవడంతో. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని కోరుతూ, కేంద్రానికి లేఖ రాసింది నేనే అన్నారు.అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ .రావాలని ఏపీ, తెలంగాణ సీఎంలను ఆహ్వానించినా వెళ్లని మూర్ఖుడు కేసీఆర్ అని,ఏపీ ప్రభుత్వంతో కుమ్మక్కై అపెక్స్ కౌన్సిల్ కు రాకుండా కావాలనే దుమ్మా కొట్టిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఆ తరువాత తెలంగాణ కోసం మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి రెండోసారి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టించిన రాలేదు.చెప్పారు.

**కేసీఆర్ చేసిన అన్యాయాన్ని నిలదీస్తూ.,బీజేపీ ఢిల్లీ నుండి గల్లీదాకా నిరసనలు చేసినం.**

తెలంగాణ నుండి తీవ్రమైన ఒత్తిడి రావడంతో కేసీఆర్ 575 టీఎంసీల నీరు కావాలంటూ యూ టర్న్ తీసుకుంది నిజం కాద, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని అనేకసార్లు సీఎంకు, కేంద్రానికి లేఖ రాసింది బండి సంజయ్ అన్నారు.కేఆర్ఎంబీ ద్వారా లేఖ రాసి ఆ ప్రాజెక్టును ఆపింది కేంద్రమే అని, తెలంగాణకు అన్యాయం జరగకుండా ఆపింది బిజెపి పార్టీ అన్నారు.

సిగ్గు లేకుండా ఇయాళ కాంగ్రెస్, బీఆర్ఎస్ అసెంబ్లీ సాక్షిగా బూతులు తిట్టుకుంటూ, అబద్దాలాడుతూ ప్రజలను మోసం చేస్తున్నాయి,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపింది మేమేనని బాతాలు కొడుతున్న, కాంగ్రెస్ దమ్ముంటే రుజువు చేయగలదని సవాల్ విసిరారు.ఆనాడు కాంగ్రెస్ నేతల అడ్రస్ కూడా లేదు నీళ్ల చరిత్ర కంటే కేసీఆర్ వ్యవహారశైలి, ఆయన చరిత్రను ఎక్కువ చదివిన,కేసీఆర్ అబద్దాలకే ఎక్కువ ప్రచారం జరిగింది.కేసీఆర్ బ్రేకింగ్ న్యూస్ తో అబద్దాలు ప్రచారం చేస్తే,కేంద్ర జల్ శక్తి గజేంద్రసింగ్ షెకావత్ తో ప్రెస్ మీట్ పెట్టించి షేక్ చేయించిన విషయం గుర్తు చేశారు.ఆ దెబ్బకు కేసీఆర్ ఫాంహౌజ్ కు పారిపోయారో తప్ప నోరు మెదపలేదు అన్నారు.

కేసీఆర్ సర్కార్ అవినీతి, అక్రమాలను బయటపెడుతున్న కల్వకుంట్ల కవితకు హ్యాట్సా ఫ్ తెలిపారు.ఎవరు అవినీతి, అక్రమాలు బయపెట్టినా కేంద్రం వారికి సహకరిస్తుంది.రోజా ఇంట్లో దావత్ వెనుక ఉన్న మర్మమేందో కూడా కవిత బయటపెట్టాలని కోరుతున్నా,ఆనాడు, రోజా పెట్టిన నాన్ వెజ్ తిని తిరుమల టూర్ ను కూడా కేసీఆర్ రద్దు చేసుకున్నడు,ఇప్పటికైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొంగ నాటకాలు ఆపాలన్నారు.

**తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎన్నడూ రాజీపడకుండా ఉద్యమించిన చరిత్ర బీజేపీదే**

క్రిష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఎదుట సరైన వాదనలు వినిపిస్తే తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దవచ్చని పదేపదే కోరతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, గుగ్గిళ్ల రమేష్, డి శంకర్, బోయినిపెల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీలపై చర్చ జరపాలి

బీఆర్ఎస్ పదేళ్ల పాలనా అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి నీళ్ల విషయంలో దక్షిణ తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దాలని కోరారు.అందుకోసం కలిసి రావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను కోరుతున్నాన్నారు. ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకూడదు..చట్ట ప్రకారమే నీటి వాటా పంపిణీ జరగాలన్నదే బీజేపీ అభిమతంఅన్నారు.కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని రేవంత్ రెడ్డి ఎందుకు కోరడం లేదని,రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితం ఎందుకయ్యారో రేవంత్ సమాధానం చెప్పాలన్నారు.కేంద్రం ఏమీ చేయలేదని చెబుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు... తెలంగాణకు మోదీ ప్రభుత్వం 11 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లు ఇచ్చిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదు,పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నయాపైసా కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కూడా కేంద్రంపై మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు.



## హ్యాట్రిక్ ఉప సర్పంచ్‌కు అరుదైన గౌరవం

**ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా దొంతరవేన రమేష్**
**ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపసర్పంచ్ లు**

**జమ్మికుంట, జనవరి 8 (నినాదం)**

జమ్మికుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు. మాచనపల్లి గ్రామం నుండి మూడుసార్లు ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించిన రమేష్ యాదవ్ కు అరుదైన గౌరవం దక్కింది. బుధవారం జరిగిన సమావేశంలో మండలం లోని 15 మంది ఉపసర్పంచు లు రమేష్ కు మద్దతు తెలపడంతో మండల ఫోరం ఉపసర్పంచు ల అధ్యక్షుడిగా రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన సహచర ఉప సర్పంచల అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కొరకు ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం తోని అధికారులతో సమస్యల పరిష్కారం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం తోపాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో కేంద్రం నుండి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు.



## వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి

**రోడ్డు భద్రతపై అవగాహన.. ట్రస్మా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**
**హుజురాబాద్ ఎంవిఐ కంచె వేణు**

**జమ్మికుంట, జనవరి 8 (నినాదం)**

రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహనదారునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగారోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగముగా బైక్ ర్యాలీ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 సందర్భంగా భారతదేశవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడానికి అనేక బైక్ ర్యాలీలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు పేర్కొన్నారు.ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం మరియు బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం.హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని ర్యాలీల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.నిబంధనల పాటింపు: అతివేగం నివారించడం, సీట్ బెల్ట్ ధరించడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం వంటి నియమాలపై నినాదాలు విద్యార్థుల భాగస్వామ్యం యువతను విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ వారి ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు.కార్యక్రమాల్లో భాగంగా అధికారులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు చేయిస్తూ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వస్తున్న వ్యక్తులు, వాహదారులు అంతే ముఖ్యమన్న విషయం పదే పదే గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు తిరుపతి రెడ్డి టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ తో పాటు పలువురు ప్రైవేటు ఉపాధ్యాయులు రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కరీంనగర్, జనవరి 8(నినాదం)**

ప్రతిమ ఫౌండేషన్, వికాస తరంగిణి, తీగలగుట్టపల్లి 1వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రస్తుత 2వ డివిజన్ తీగలగుట్టపల్లి లోని బస్తీ దవాఖానాలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తీగలగుట్టపల్లి డివిజన్ ప్రజలు ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి భారీగా తరలివచ్చి , వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో 2డి ఎకో,ఈసీజీ,పాప్స్ మీయర్,మామోగ్రఫీ అన్ని రకాల ఎక్స్రేలు , కళ్ళకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలను డాక్టర్లు నిర్వహించి, అవసరమైన మందులను అందించారు. మరి కొంతమందికి రోగులకు వైద్య సలహా ,సూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తనవంతుగా సహకారం అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి డివిజన్ ప్రజలందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు .డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాజగోపాల్ ఇట్టి ఉచితవైద్య శిబిరాన్ని సందర్శించారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిణి తీగలగుట్టపల్లి శాఖ07 ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ వారితో కలిసి నిర్వహించిన ఫ్రీ హెల్త్ క్యాంపులో చీఫ్ కోఆర్డినేటర్ అరణీ చరణ్ రావు ,పిఆర్ఓ సాదుల భాస్కర్ ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ శ్రీమతి గోపగోనిస్వర్ణలత ప్రజ్ఞ ,కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి సంస్కార్ కోఆర్డినేటర్ అమల వికాస తరంగిణి సభ్యులు ప్రతిమ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్ ప్రతిమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**కరీంనగర్, జనవరి 8(నినాదం)**

నగరపాలక సంస్థ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కరీంనగర్ వెస్ట్ జోన్ పరిధిలో జరిగిన భారతీయ జనతా పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశనం చేసిన మాజీ మేయర్ బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ఎన్నికలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టికెట్టు ఎవరికి వచ్చినా ఐకమత్యంగా ఉండి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని మేయర్ గా గెలిపించే బాధ్యత కూడా సమిష్టిగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కరీంనగర్ వెస్ట్ జోన్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల తాగునీటి కోసం ధర్నాకు దిగిన విశారదన్ మహరాజ్

**నినాదం, జనవరి 8(నినాదం)**

లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర లో గురువారం భాగంగా డాక్టర్ విశారదన్ మహరాజ్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు అందుబాటులో ఉన్న ఏఎన్ఎం స్వప్న ను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు ఎ న్ ఎం ఉపకేంద్రం ఇంచార్జ్ జూమ్ మీటింగ్ కు వెళ్లారని తెలియజేశారు.తదనాంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లారు అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు తాగునీరు,మౌలిక సదుపాయాల కోసం చాలా ఇబ్బంది అవుతుందని తాగడానికి బోరుబావి లోని నీరు తాగితే అనారోగ్యం పాలవుతున్నామని తెలిపారు దీనితో స్పందించిన డాక్టర్ విశారద మహారాజ్ విద్యార్థుల తాగునీటి కోసం ధర్నాకు దిగారు. మిషన్ భగీరథ ఏఈ గారితో చరవాణిలో మాట్లాడి విషయాలు తెలిపారు ఏ ఈ సరైన స్పందన తెలుపకపోవడంతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో చరవాని సహాయంతో విషయాన్ని తెలిపారు. దీనికిగాను అనుకూలంగా స్పందించిన కలెక్టర్ మంత్రి అధికారులకు పలు సూచనలు చేసి విద్యార్థులకు నీరు అందేటట్లు ప్రత్యామ్నాయం కల్పించారు దీంతో డాక్టర్ విశారదన్ మహారాజ్ ధర్నా విరమించారు.పలువురు జేఏసీ నాయకులు బీసీ ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## న్యూ మిలీనియంలో.. సంక్రాంతి సంబరాలు





**ఆకట్టుకున్న చిన్నారుల హరిదాసుల వేషాలు**
**సంస్కృతిని ప్రతిబింబించేలా వేడుకలు**
**విద్యాసంస్థల చైర్మన్ మునిపట్ల తిరుపతిరెడ్డి**

**జమ్మికుంట, జనవరి 8 (నినాదం)**

చిన్నారుల హరిదాసుల వేషాలు.. భోగి మంటలు సంక్రాంతి పండుగ సంబరాల మధ్య న్యూ మిలీనియం విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా పంటలు కోతకొచ్చే సమయంలో ధాన్యాన్ని ఇంటికి తీసుకుని వచ్చే రైతన్నలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే జమ్మికుంట పట్టణం లోని న్యూ మిలీనియం విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల హరిదాసుల వేషాలు గంగిరెద్దులు, భోగి మంటలు సంక్రాంతి సంబరాల సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ న్యూ మిలీనియం విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం జరిగే పండగల మాదిరిగానే ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ వేడుకలను చిన్నారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందని సంక్రాంతి పండుగ పర్వదినం ప్రతి ఒక్కరి ఇంటిలో నూతన కాంతులను తేజస్సును తీసుకొని రావాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యతో పాటు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని అందుకే న్యూ మిలీనియం స్కూల్స్లో విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి తిరుపతిరెడ్డి తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ మెప్పు కోసమే కాంగ్రెస్ నాయకుల విమర్శలు

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**
**జీవి రామకృష్ణా రావు**

**కరీంనగర్, జనవరి 8(నినాదం)**

మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణా రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పై పలు విమర్శలు చేశారు. అధిష్టానం మెప్పు కోసమే కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి మరి కేటీఆర్ పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై ప్రశ్నించడం తప్పా అంటూ ఆయన కాంగ్రెస్ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసిఆర్ ఏంపి , కేంద్ర మంత్రి , సిఎంగా తెలంగాణ ప్రాంతం అభివృద్ధి కొరకు పాటుపడ్డ వ్యక్తి, తెలంగాణ రాష్ట్రం సాధించిన నాయకునిపై విమర్శలు చేయడం ముర్కత్వం అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. రమణీయం





**వెంకటేశ్వరుని ఉంజాల్ సేవ**
**కనుల పండుగగా సహస్ర దీపాలంకరణ**
**తిరుపతి తరహాలో వేడుకలు**

**జమ్మికుంట, జనవరి 8 (నినాదం)**

ఓం నమో వెంకటేశాయ.. గోవిందా.. గోవిందా అంటూ వందలాది మంది భక్తుల నామస్మరణతో వెంకటాద్రి నగర్ లో ప్రతిష్టింపజేసిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఉంజాల్ సేవ కమనీయం రమణీయంగా జరిగింది. జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో ప్రతిష్టింపజేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామికి నిర్వహించే విధంగా అర్చకులు హరికృష్ణ ఆచార్యులు, వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య గురువారం తెల్లవారుజామున వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అర్చనలను నిర్వహించి ఉత్సవ మూర్తులను ఊయలలో పెట్టి పాటలు పాడుతూ ఉంజాల్ సేవ నిర్వహించారు. అదేవిధంగా భక్తులు దేవాలయంలో సహస్ర దీపాలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా మాట్లాడుతూ స్వామివారికి ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా తిరుపతి వెంకటేశ్వర స్వామికి నిర్వహించే పూజా కార్యక్రమం విధానాన్ని జమ్మికుంట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించడం జరిగిందని స్వామి వారి ఉంజాల్ సేవలో భక్తులు పులకించిపోయారని పేర్కొన్నారు.

**ఆండాళ్ సేవాసమితి సేవలు అభినందనీయం**

వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సహస్ర దీపాలంకరణ ఉంజాల్ సేవ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆండాళ్ సేవ సమితి చేసిన సేవలు అభినందనీయమని ఆలయ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా తెలిపారు. గత పది రోజులుగా ఆండాళ్ సేవ సమితి అధ్యక్షురాలు ముక్క జయంతి ఆధ్వర్యంలో వారి టీం సభ్యులు అహర్నిశలు శ్రమించి విరాళాలు స్వీకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో వారు చేసిన కృషి అభినందనీయమని ఆ స్వామివారి కృపా కటాక్షాలు వారిపై ఉండాలని ఆయన ఈ సందర్భంగా వారిని అభినందించారు.



## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

**వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష**

**కరీంనగర్, జనవరి 8(నినాదం)**

జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులో గల శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆలయ చైర్మన్లు, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులతో సమీక్షించారు. వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాకు, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని,ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ తదితర విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో సుధాకర్ ఆలయ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.



## అప్పులు తీర్చాలని బాధితుల ఆందోళన

**కోదాడ,జనవరి 8( నినాదం):**
తమ అప్పులు తీర్చాలని లేదంటే ఆత్మహత్య చేసుకుంటామంటూ బాధితులు ఆందోళన చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం లో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తానం రవీందర్ రెడ్డి గ్రామంలో కొందరి దగ్గర సుమారు ₹ కోటి అప్పులు చేశాడు. అప్పుల బాధతో నాలుగు నెలల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరోజు అప్పులు ఇచ్చిన వారు ఆందోళన చేయడంతో మృతుని తండ్రి నెమ్మదిగా అప్పులు తీర్చుతామని హామీ ఇవ్వడంతో సద్దుమణిగారు. నాలుగు నెలలైనా తమ అప్పులు తీర్చకపోవడంతో బాధితులు గురువారం అమృతా రెడ్డి ఇంటి ఎదుట టెంట్ వేసి ఆందోళన నిర్వహించారు. తమకు న్యాయం చేయకపోతే తామూ చస్తామంటూ పురుగుమందుల డబ్బాలతో ఆందోళన చేశారు. పరిస్థితి గమనించిన జేపీగూడెం, బేతవోలుకు చెందిన కొందరు పెద్దలు జోక్యం చేసుకుని పెద్ద మనుషుల ద్వారా సమస్యను పరిష్కరించుకుందాం అని బాధితులను శాంతపరిచారు. వచ్చే ఆదివారం వారు ఈ సమస్యకు పరిష్కారం సూచిస్తారు.

### వ్యవసాయ అధికారులు రైతులకు

## సలహాలు సూచనలు ఇవ్వాలి

### రాష్ట్రవ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్

**నల్లగొండ ప్రతినిధి జనవరి 8 (నినాదం ) :**
వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్ అధికారులకు సూచించారు.



గురువారం జిల్లా వ్యవసాయ కార్యాలయంలో తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ యూరియా యాప్ పై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ , ఏ.డి.ఏ రామారావు మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ సైదా నాయక్, వ్యవసాయ అధికారులు ముని కృష్ణయ్య , కీర్తి , శ్రీ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు కూడబెట్టి... గుంతను పూడ్చి...



**కోదాడ,జనవరి 8(నినాదం):**
బ్రిడ్జిపై ఏర్పడ్డ గుంతతో నిత్యం వాహనదారులు నరకయాతనఅనుభవిస్తున్నారు. బాగు చేస్తారనుకున్న ప్రభుత్వం అధికారులు ఎంతకు స్పందించడం లేదు. చివరికి వారే రంగంలోకి దిగి గుంతను పూడ్చారు. వివరాలు లోకెళితే...కోదాడ నుండి వాయల సింగారం వెళ్లేందుకు మార్గమధ్యంలో బంధం వాగుపై ఉన్న బ్రిడ్జి నిర్మాణం సరిగ్గా లేకపోవడంతో పెద్ద గుంతపడి వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. స్పందించిన వాయల సింగారం ఆటో డ్రైవర్లు తమ సొంత ఖర్చులు 5000 రూపాయలతో గుంత వద్ద కాంక్రీట్ వేశారు. ఆటో డ్రైవర్లు చేస్తున్న పనిని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**వరంగల్ జనవరి 8( నినాదం) :**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్ పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని పాఠశాలకు పేరు తేవాలి

### సర్పంచ్ నక్క బంగారయ్య



**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం):**
విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ నక్క బంగారయ్య కోరారు.గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో గురువారం(వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్, నోటు పుస్తకాలు, పెన్నులను సర్పంచ్ నక్క బంగారయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి విద్యకు మొదటి ప్రాదాన్యత ఇస్తున్నదని చెప్పారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య అందించాలన్న కృషిని ఆయన కొనియాడారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణం పరిష్కరిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వనమోని జంపన్న, ఇంచార్జ్ హెచ్ ఎం శంకర్, ఉపాధ్యాయులు స్వామి, నాగేంద్రం, సునీత, ఈశ్వర్, గ్రామస్తులు జనిగె చెంద్రయ్య, వడ్డెమాన్ వెంకటస్వామి, మల్లయ్య, రాము, బుచ్చయ్య, టి.శంకరయ్య చారి, మల్లేష్, రాజు, మహేష్, యాదగిరి, స్వామి, లోకేశ్, తదితరులు పాల్గొన్నారు

# విద్యతోపాటు క్రీడలు ముఖ్యమే

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి జనవరి 8( నినాదం) :**
మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు విద్యతోపాటు, క్రీడలు ముఖ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా ,చర్లపల్లి విపస్య పాఠశాలలో నిర్వహించనున్న అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని పాఠశాలలు అధిక జీపీఏలు సాధించాలన్న లక్ష్యంతో విద్య పైన దృష్టి సారిస్తున్నాయని, క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే ప్రైవేటు విద్యా యాజమాన్యాలు పేద విద్యార్థుల కు ఎల్లవేళలా సహాయం అందించేలా చూడాలన్నారు. క్రీడల్లో గెలుపు ,ఓటములను సమానంగా స్వీకరించాలని, ఓడిన వారు బాధపడ కూడదని మరోసారి పట్టుదలతో ఆడి గెలుపు సాధించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో భాగంగా ఒక్కొక్కటి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎల్బీసీ వద్ద నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మాణంలో ఉందని తెలిపారు. తరగతి గదులు, డార్మెంటరీ ,డైనింగ్ ,కిచెన్, క్రికెట్ ఫుట్బాల్ స్టేడియంలతో ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా వీటిని నిర్మిస్తున్నామని, వచ్చే సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభం అవుతాయని తెలిపారు. పాఠశాల/ కళాశాల వదిలిన వెంటనే ఉద్యోగం వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వీటిని రూపొందిస్తున్నదని, ప్రతి విద్యార్థి జీవితంలో రాణించేలా చదువుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్గాఏర్పాటవుతున్నందున భవిష్యత్ లో నల్గొండ ను స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్థామని, ఆర్ అండ్ బి ద్వారా 200 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, 700 కోట్ల రూపాయలతో పట్టణంలో భూగర్భ డ్రైనేజీ నిర్మిస్తున్నామని, నల్గొండను హైదరాబాద్ కు మోడల్ గా చేయాలనే సంకల్పంతో ఉన్నట్లు మంత్రి తెలిపారు .ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా12 కోట్ల రూపాయలతో నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రాథమిక పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందని, త్వరలోనే ఈ పాఠశాల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో క్రీడలు చాలా అవసరమని, శారీరకంగా, మానసికంగా ఉండేందుకు క్రీడలు తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం తరపున విద్యార్థులకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ఓడిన, గెలిచినవారు క్రీడలను సమానంగా తీసుకోవాలన్నారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ , డిటిసి వాణి, పాఠశాల యాజమాన్యం ఉన్నారు.

# నోటీసుల పేరుతో కాంగ్రెస్ కపట నాటకాలు

- మభ్యపెట్టి ఓట్లు దండుకుండేందుకు సరికొత్త పన్నాగం
- నిరుపేదల ఇండ్లను తొలగించేందుకు ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోం
- పైసా ఖర్చు లేకుండా కోర్టుకెళ్లే బాధ్యత బిఆర్ఎస్ దే
- బాధితులకు భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ, జనవరి (8 నినాదం):**
ఐదు దశాబ్దాలుగా అన్ని రకాల పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న నిరుపేదల ఇండ్లను తొలగించేందుకు ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమని బాధితులుగా అండగా పైసా ఖర్చు లేకుండా టిఆర్ఎస్ కోర్టుకెళ్లి న్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బాధితులకు భరోసా ఇచ్చారు.. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ వీధిలో చెరువును ఆక్రమించుకున్నారంటూ గ్రీన్ ట్రిబ్యునల్ నుండి నుండి నోటీసులు అందుకున్న బాధితుల ఇండ్లుతిరుగుతూ ఓదార్చారు.. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ ఏదో ఒక పేరు మీద ప్రజలను భయభ్రాంతులను చేస్తుందని కపట నాటకాలు ఆడుతుందని అందులో భాగంగానే ఈ నోటీసుల జారీ అని పేర్కొన్నారు.. తిరిగి వారిని మభ్య మభ్యపెట్టినట్టు నటించి ఓట్లు దండుకోవడానికి ఈ ఎత్తుగడని విమర్శించారు... అన్ని రకాల పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న నిరుపేదల ఇండ్ల ఒక్క ఇటుక కదిలించినా చూస్తూ ఊరుకోబోమని బాధితులుగా అండగా పైసా ఖర్చు లేకుండా టిఆర్ఎస్ కోర్టుకెళ్లి న్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బాధితులకు భరోసా ఇచ్చారు.. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని సాయి బాబా థియేటర్ వీధిలో చెరువును ఆక్రమించుకున్నారంటూ గ్రీన్ ట్రిబ్యునల్ నుండి నుండి నోటీసులు అందుకున్న బాధితుల ఇల్లు తిరుగుతూ ఓదార్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్ ఏదో ఒక పేరు మీద ప్రజలను భయభ్రాంతులను చేస్తుందని కపట నాటకాలు ఆడుతుందని అందులో భాగంగానే ఈ నోటీసుల జారీ అని పేర్కొన్నారు.. తిరిగి వారిని మభ్య మభ్యపెట్టినట్టు నటించి ఓట్లు దండుకోవడానికి ఈ ఎత్తుగడని విమర్శించారు... 1100 ఎకరాలు విస్తీర్ణం ఉన్న కోదాడ పెద్ద చెరువును బడాబాబులు అధికారులు అండదండలతోనే ఆక్రమించుకున్నారని వారిపై చర్యలు తీసుకోకుండా రోజువారి కూలి చేసుకొని పైసా పైసా కూడా పెట్టుకుని కొనుక్కున్న నిరుపేదలను ఆక్రమణదారులంటూ నోటీ సులు ఇవ్వడం శోచనీయమన్నారు.... ఆక్రమణలకు మున్సిపాలిటీ వారే బాధ్యులని బాధితుల పక్షాన వారే కోర్టుకెళ్లాలన్నారు.. ఇంటి పన్ను నాలా పన్ను కరెంటు పనులు చెల్లించేటప్పుడు అధికారులకు ఆక్రమణ ఎందుకు గుర్తుకు రాలేదని విమర్శించారు.. బాధితుల ఇళ్ళ ఒక్క ఇటుక కదిలించిన ఊరుకునేది లేదని పైసా ఖర్చు లేకుండా బి ఆర్ ఎస్ ఏ కోర్టుకెళ్లి న్యాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్ మాజీ కౌన్సిలర్లు చింతల నాగేశ్వరరావు మామిడి రామారావు మేదర లలిత వెంకట్ టిఆర్ఎస్ నాయకులు గట్ల కోటేశ్వరరావు కర్ల సుందర్ బాబు ఉపేందర్ చీమ శ్రీను రాజేష్ చలిగంటి వెంకట్ పట్టణ నాయకులు ఉన్నారు

# క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలి

### సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీలో ఎమ్మెల్యే డా. మురళీ నాయక్






**మహబూబాబాద్ జనవరి 8 (నినాదం):**
గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు.గురువారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో ఎం ఎల్ ఏ,లెనిన్ వత్సల్ టోప్పో, ఐ.ఎ.ఎస్.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) తో కలిసి సీఎం కప్ –2026 టార్చ్ ని వెలిగించి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ర్యాలీకి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్ లో పాల్గొన్న నిఖత్ జరీన్, టీ20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత జట్టు సభ్యుడు మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీ స్థాయిలో నియామకాలు చేస్తారన్నారు. క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ కెరీర్ గా మారుతాయన్నారు. మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి ఎంపికవుతున్న యువ క్రీడాకారులు, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొందే అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. సీఎం కప్–2026 ప్రధానంగా గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాలో క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించి, ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయని అన్నారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిల్లో ప్రతి క్రీడాకారుడికి తగిన అవకాశాలు పొందేలా చేస్తాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో మహబూబాబాద్ నియోజకవర్గం చెందిన క్రీడాకారులు సెలెక్ట్ కావాలి. అలాగే రాష్ట్రం నుండి ఒలంపిక్ లో జరగబోయే క్రీడల్లో కూడా మహబూబాబాద్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన క్రీడాకారులు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేశ్వర్, క్రీడల శాఖ అధికారిణి జ్యోతి, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు, సర్పంచ్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యా ర్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కిటకాలు,వ్యాధులపై అవగాహన

**మహాదేవపూర్ జనవరి,(నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, జిల్లా ఎన్ సి వి బి డి సి ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కీటక జనిత సంక్రామిత వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు.గాలి, నీటి, వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధులు పై ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కీటక వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా ఈ వ్యాధులు దోమల ద్వారా వస్తాయని తెలిపారు. గాలి ద్వారా టీబి క్షయ కుష్టు వ్యాధి నీటి ద్వారా డయేరియా కలరా లాంటి వ్యాధుల గురించి, ఆశా కార్యకర్తలు ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడే నిర్వహణ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్ సి డి బిపి షుగర్ వ్యాధులపై మాత శిశు సంరక్షణ వ్యాక్సినేషన్, గర్భవతులను రిజిస్ట్రేషన్ చేయడం కోసం గవర్నమెంట్ ఆసుపత్రులకు పంపించడం క్యాన్సర్ వ్యాధి పేషంట్లను గుర్తించి జిల్లా ఆసుపత్రులకు పంపించారని అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం యం ఎల్ హెచ్ పి డాక్టర్లు బ్రాహ్మణపల్లి హరిణి, అన్నారం రమ్య, బొమ్మాపూర్ వినయ్ మరియు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి సుధాకర్ సబ్ యూనిటీ ఆఫీసర్లు అలీమ్ రమేష్ జిల్లా ఎపడమిక్ టిం మెంబెర్స్ పరమేష్ గోపి సతీష్, హెచ్ ఈ ఓ నాగరాజు, పి హెచ్ ఎన్ నీరజ, హెల్త్ సూపర్ వైజర్ సమ్మక్క హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ కీర్తి, స్వరూప,డి ఈ ఓ వెంకటేష్ ఏ ఎన్ యం లు హేమ లత, వెంకటమ్మ, సుశీల, తిరుపతమ్మ, రాజమణి, విజయ, ఆశా వర్కర్స్, మాక్బుల్ తదితరులు పాల్గొన్నారు. ఆశాలు పాల్గొన్నారు.





## గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**చింతపల్లి, జనవరి 8(నినాదం):**
ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను తెలుసుకొని పాలకవర్గంతో మమేకమై పరిష్కరిస్తామని స్థానిక గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందిస్తామని గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రజల సహకారంతో అందరిని కలుపుకుని గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. మండల కేంద్రంలో 12 వార్డ్ లో పైప్ లైన్ లీకేజ్ కావడంతో వార్డు ప్రజలు దృష్టికి తీసుకురాగా గురువారం పైప్ లైన్ మరమ్మతులు చేయించామని ఆమె తెలిపారు. గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చి ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవాలని అన్నారు. సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, 12వార్డ్ మెంబర్ చెట్లపల్లి స్వాతి ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, ముషావర్ తదితరులున్నారు.

## అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ




**సూర్యాపేట ప్రతినిధి జనవరి 08 (నినాదం):**
జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావాహుల నుంచి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, కొడకండ్ల ఉపేందర్ రెడ్డి, జానకి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, రావుల రాంబాబు, రుద్రంగి రవి,సాయి నేత, సిరివెళ్ల శబరి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 10 వేల టన్నుల యూరియా నిల్వలు

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



**కోదాడ,జనవరి 8(నినాదం):**
జిల్లాలో 10 వేల టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో కలవని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కోదాడ పట్టణంలో గురువారం ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ...సొసైటీ లు, ప్రైవేట్ డీలర్స్ ద్వారా ఎరువులను అందచేయడం కొరకు అన్ని రకాల ఏర్పాట్లు చేసామన్నారు. రైతులు అధిక యూరియా వాడడం వలన అనేక రకాలైన అనర్థాలు వస్తాయి అని, చీడపీడల ఉధృతి అధికం తోపాటు, ఖర్చు కూడా పెరుగుతుంది అన్నారు. కావున రైతులు పంటమీద యూరియా ఎకరానికి రెండు బస్తాలను మాత్రమే వినియోగించాలన్నారు. వ్యవసాయ సహయ సంచాలకులు ప్రశాంతి, వ్యవసాయ అధికారి పాలెం రజనీ, డీలర్స్, రైతులు పాల్గొన్నారు.

# చైనా మాంజా వద్దు..

### సంక్రాంతి సంబరాల్లో ప్రాణాలతో ఆటడొద్దు

**నైలాన్ దారాలు ప్రాణాంతకం.. సాధారణ దారాలతోనే గాలి పటాలు సురక్షితం : వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8(నినాదం):**
చైనా మాంజా వద్దు.. సంక్రాంతి సంబరాల్లో ప్రాణాలతో ఆటలాడవద్దని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు ఎస్పీ సునీతా రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ తెలిపారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం–1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్–100కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ప్రజలను కోరారు.





## పెండింగ్ వీ-హబ్ భవన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 08 (నినాదం)**

వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన వీ-హబ్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో గాయత్రి విద్యార్థులకు అంతర్జాతీయ ర్యాంకులు

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 08 (నినాదం)**



ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో గాయత్రి విద్యానికేతనన్ విద్యార్థులు అంతర్జాతీయ ర్యాంకులు సాధించారు. ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్(బెంగళూరు)పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు పతకాలు అందజేశారు. ఈ పరీక్షలో జంగంపల్లి సాత్విక 9వ తరగతి,అంతర్జాతీయ ర్యాంకు 43 సాధించగా,చాట్ల శ్రీమాన్ 8వ తరగతి, అంతర్జాతీయ ర్యాంకు 48 సాధించి విశిష్ట ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి,కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.విద్యార్థుల విజయాలు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులను నిర్వాహకులు,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హృదయపూర్వకంగా అభినందించారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి...

### డిగ్రీ కళాశాలను సందర్శించిన మల్లేపల్లి సర్పంచ్



**మంథని జనవరి 8( నినాదం)**

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మల్లేపల్లి సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ తెలిపారు. గురువారం మంథని పరిధిలోని డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ చైట్ల పరిష్కయ్య వారిని శాలువాతో సత్కరించారు. అదే విధంగా కళాశాలలోని కోర్సుల వివరాలను, మౌలిక సదుపాయాలను గురించి వివరిస్తూ, కళాశాలకు అవసరమైన బాలికల హాస్టల్ వసతిని, అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేయడం, కళాశాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేస్తామన్నారు. కళాశాల సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తపరుస్తూ కళాశాలలో నెలకొన్న సమస్యలను తీర్చడానికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు ,వార్డు మెంబర్ బూడిద సందీప్ , గువ్వల ప్రశాంత్ , మాజీ సర్పంచ్ ఎరుకల శశికుమార్, ముస్కుల రాజిరెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్హానా, మానస, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, సిబ్బంది శ్రీనివాస్, రాజు, దుర్గారాజు, సురేష్ పాల్గొన్నారు.

## ఆయుష్ సేవలు అభినందనీయం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్

**సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం):**



ఆయుష్ సేవలు అభినందనీయమని పెద్దపల్లి జి ల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు. ఆయుష్ హాస్పిటల్ ను ఆయన గురువారం సందర్శించారు.వైద్య సేవల పట్ల సంతృప్తి పడి తమ సంతోషం వ్యక్తం చేశారు.ఆయుష్ వైద్యశాల మరింత ఆదరణ పొందాలని ఆకాంక్ష తె లియ జేశారు. ఈ సందర్భంగాఆయన,ఆయుష్ వైద్యశాల యందు అందుతున్న వైద్య సేవల గు రించి అడిగి తెలుసుకున్నారు.జిల్లా ప్రజలందరూ ఇక్కడ అందుతున్న ఆయుష్ వైద్య సేవలను ఉ పయోగించుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయుష్ వైద్యులు డా. ప్రభాకర్, డా. జ్యోత్స్న , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని శా లువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టు సుధాకర్, శ్రీమతి రీటా సునీత, ఎస్ ఎ ఓ లు శ్రీమతి మేఘమాల, స లాం , ఎస్ సి ఎస్ కృష్ణమూర్తి, ఇతర సిబ్బంది ఉన్నారు.

## బిసి సబ్ ప్లాన్ అమలు కోసం అదనపు కలెక్టర్ కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వినతి

**నిర్మల్ ప్రతినిధి,జనవరి 08.(నినాదం):**



తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరికీ సామాజిక న్యాయం చేకూరాలంటే వెంటనే బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. గురువారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో పార్టీ జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గైని సాయి మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీల సంక్షేమం కోసం బడ్జెట్లో జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని, ఆ నిధులు ఇతర రంగాలకు మళ్లించకుండా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల అభ్యున్నతి కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టేడు శంకర్, జిల్లా మహిళా వింగ్ అధ్యక్షురాలు లక్ష్మి , అధికార ప్రతినిధి సుతారి శంకర్, ఉపాధ్యక్షులు గోదూరి రమేష్, మైనారిటీ అధ్యక్షులు సాబీర్, కోశాధికారి మారుతి సింధే, యూత్ అధ్యక్షులు పసుల హరీష్, కుంటాల మండలం యూత్ అధ్యక్షులు మగ్గిడి రామ జిల్లా కమిటీ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి సబ్ ప్లాన్ అమలుపై నిర్ణయం తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

# సింగరేణిని ఏటీఎంగా మార్చిన కాంగ్రెస్

## సింగరేణి బకాయిలపై కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం

### కార్మిక హక్కులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

### గుర్తింపు యూనియన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**గోదావరిఖని, జనవరి 08 (నినాదం):**

తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు 19 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 24 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణి రక్షించడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి ఐ ఎన్ టి యు సి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన అశాంతితో గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్ మంగీలాల్ కూసన వీరభద్రం ప్రభాకర్ రెడ్డి సదానందం 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఐలి శ్రీనివాస్ నాగెల్లి సాంబయ్య మల్రాజు శ్రీనివాసరావు మేడిపల్లి సంపత్ బండి రమేష్ బడితల సమ్మయ్య నాగెల్లి వెంకటేశ్వర్లు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాసరావు జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 123 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం

- వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్డిఓ వద్ద నమోదు చేయాలి
- సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**గోదావరిఖని, జనవరి 08 (నినాదం):**



తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 వేల మంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చాము. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాల విమర్శించారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాటుపడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆ రఎస్ ప్రభుత్వ హయాములో సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు 19 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో 24 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సిన స్థితి వచ్చిందని పేర్కొన్నారు. సింగరేణి రక్షించడానికి కార్మికులకు జీతభత్యాలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏఐటియుసి ఐ ఎన్ టి యు సి సంఘాలు మెడికల్ బోర్డు ప్రతి నెలలో రెండు పర్యాయాలు నిర్వహిస్తామని చెప్పి గడిచిన 10 నెలల్లో ఒక్క బోర్డు కూడా నిర్వహించలేదని విమర్శించారు. వేలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన అశాంతితో గందరగోళంలో ఉన్నారని పేర్కొన్నారు. సింగ రేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల కాల పరిమితి ముగిసినందున తక్షణమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంతో జరిగే సంప్రదింపులకు అన్ని కార్మిక సంఘాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కోశాధికారి చెల్పూరి సతీష్, కేంద్ర ఉపాధ్యక్షులు మెడికల్ సంపత్ కుమార్ మంగీలాల్ కూసన వీరభద్రం ప్రభాకర్ రెడ్డి సదానందం 11 డివిజన్ల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఐలి శ్రీనివాస్ నాగెల్లి సాంబయ్య మల్రాజు శ్రీనివాసరావు మేడిపల్లి సంపత్ బండి రమేష్ బడితల సమ్మయ్య నాగెల్లి వెంకటేశ్వర్లు గడప రాజయ్య తుమ్మ శ్రీనివాసరావు జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సీఎం కప్ పోటీలలో పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ అభిలాష

## సీఎం కప్ క్రీడాజ్యోతి (టార్చ్) ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 08.(నినాదం):**





విద్యార్థులంతా సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సీఎం కప్ భారీ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో చదువుతో పాటు క్రీడలకు సమప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలవడమే ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడమే అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో తమ పేర్లను నమోదు చేసుకొని, పోటీలలో పాల్గొనాలని సూచించారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలను, ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామీణ స్థాయి, 28 నుంచి 31 తేదీలలో మండల స్థాయి, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గాల స్థాయి, 10 వ తేది నుంచి 14 వ తేదీలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడంతోపాటు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 26వ తేదీల మధ్యలో నిర్వహించబడతాయని అన్నారు. 44 క్రీడాంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని వివరించారు. గత సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఎన్నో పతకాలను సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు, వ్యక్తిత్వ వికాసం అలవరుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆటలు ఆడేందుకు వీలుగా మరమ్మత్తులు చేయడంతో పాటు, సుందరీకరణ, అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన నిధులతో స్టేడియం ప్రధాన గేటును ఏర్పాటు చేయడంతో పాటు, మరిన్ని మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. రాజస్థాన్ లో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో యోగ పోటీలలో కాంస్య పథకాన్ని సాధించిన దిలీప్ ను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి, పతకం, జ్ఞాపికలను బహుకరించారు. శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలకు కూడా సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎం కప్ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను జీవితంలో తమ కెరీర్ గా ఎంచుకోవచ్చు అని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించిన పలువురు భారతదేశ క్రీడాకారుల విజయాలను ఉదహరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం స్టేడియంలో సిద్ధం చేసిన పిల్లల ఉద్యానవనాన్ని, అందులో ఏర్పాటుచేసిన పిల్లల ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లలకోసం అందుబాటులోకి తెచ్చిన పార్కు బాగుందని కితాబిచ్చారు. మరింత పచ్చదనం పెట్టడంతో పాటు, మరిన్ని అటవస్తులు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) జనవరి 08.(నినాదం):**

రేపు భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీలో చేపట్టే సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, బిజెపి జిల్లా అధ్యక్షులురితిష్ రాథోడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రావాల్సి ఉండగా ఢిల్లీలో ఐర్లాండ్ ప్రతినిధి బృందం చే అత్యవసర భేటీ ఉండడంతో ఆయన కార్యక్రమం రద్దయిందని తెలిపారు.సన్మాన కార్యక్రమం యధా విధిగానే కొనసాగుతుందని బిజెపి నాయకులు కార్యకర్తలు, సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్లు పెద్ద మొత్తంలో తరలి రావాలన్నారు.. ఈ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపి నగేష్ హాజరవుతారని తెలిపారు.



## సదర్ మాట్ బ్యారేజీ మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,(మామడ) జనవరి 08.(నినాదం):**

మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**గోదావరిఖని, జనవరి 08 (నినాదం):**

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల న్యాయసేవాధికార సంస్థ, గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమానికి అదనపు జిల్లా న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు, ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్‌పై న్యాయపరమైన అంశాలను వివరించారు. అనంతరం కోర్టు నుంచి గాంధీ చౌక్ వరకు రహదారి భద్రతపై నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డా. టి. శ్రీనివాస్ రావు అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి, గోదావరిఖని, ఐ.సురత్ రాజ్ సింగ్, సెషన్స్ న్యాయమూర్తి, ఎన్. వెంకట సచిన్ రెడ్డి, ప్రధాన న్యాయమూర్తి ధ్రువ వెంకటేష్, ద్వితీయ అదనపు న్యాయమూర్తి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ హరిశేఖర్, రామరాజు, లాయర్లు, కోర్ట్ సిబ్బంది, ప్రభుత్వ, శ్రీ చైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా యాప్ తో రైతులకు సౌలభ్యం

### జిల్లా సహకార అధికారి శ్రీ మాల

### రైతులు క్యూ లైన్ లో నిలబడే అవసరం లేదు, ఇంటి నుండే యూరియా బుక్ చేసుకోవచ్చు

**సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం):**



యూరియా యాప్ తో రైతులకు చాలా సౌలభ్యంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ సహకార అధికారి శ్రీ మాల స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి క్యూలైన్లో నిలబడే అవసరం లేదని, ఇంటి నుండే యూ రియా యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల పాక్స్ ఆమె సందర్శించి, యాప్ గు రించి రైతుల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, రైతుల కష్టాలను తొ లగించే అందుకే ప్రభుత్వం యూరియా యాప్ ప్ర వేశపెట్టిందని అన్నారు. యాప్ ను రైతులు అం దరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. యూరియా కావలసినవారు ఇంటినుండే బుక్ చేసుకుని పొందవచ్చు నని పేర్కొన్నారు. అనం తరం యూరియా నిల్వలను పరిశీలించి, యాప్ ద్వారా అమ్మకాలను రైతు లను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇంతియాజ్ అలీ, కేడి సిసిబి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కరీంనగర్ , సంఘ సీఈఓ వల్లకొండర మేష్,పరశురాములు సంపత్ ,సతీష్ ,శ్రావణ్ తోపాటు రైతులు ,హమాలీలు తదితరులు ఉన్నారు.

## స్వశక్తి మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు కృషి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

### ఎంపీడీవో కార్యాలయంలో అమ్మకు అక్షరమాల శిక్షణ కార్యక్రమం




**సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం);**

స్వశక్తి సంఘ మహిళలను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని సుల్తానాబాద్ మున్సి పల్ కమిష నర్ తిప్పరాజు రమేష్ స్పష్టం చేశారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పురపాలక సంఘ ఆ ధ్వర్యంలో ఏఎల్ఎఫ్ అధ్యక్షులకు, ఓబి మెంబర్ల కు, రిసోర్స్ పర్సన్ లకు (ఉల్లాస్) అమ్మకు అక్షర మాల శిక్షణా కార్యక్రమము నిర్వహించనైనది. ఈ కార్యక్రమములోభాగంగా స్వశస్తి సంఘ సభ్యుల లోఉన్న నిరక్షరాస్యసభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకు ప్రతి రోజు ప్రభుత్వం సమకూర్చిన పాఠ్యపుస్తకముల ద్వారా చదువునేర్పించుటకు, శిక్షణా కార్యక్రమం నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్ తో పాటు మేనేజర్ అలీముద్దీన్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్యా శాఖ శ్రీనివాస్, సి ఓ స్వరూప తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సు




**సుల్తానాబాద్, జనవరి 08 (నినాదం):**

ఉద్యానపట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్య వ సాయ,జిల్లా సహకార,తిరుమల ఆయిల్ కంపె నీ,ప్రాథమిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్పత్తి కమిషనర్ కార్యదర్శిఆదేశాల మేరకు పెద్దపల్లి జి ల్లా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామం రైతు వేదిక లొ ఉద్యాన , వ్యవసాయ సహకార శాఖ ల సిబ్బందికి ఆయిల్ పామ్ పంట సాగు పై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాఆయిల్ పామ్ కంపెనీ సీఈవో కేశవ్ కళ్యాణ్ మా ట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట లాభాలు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చే యాలని మార్కెటింగ్ సదుపాయం రైతు ఇబ్బంది కాకుండా 10 కిలోమీటర్ల దగ్గర లో ఏర్పాటు చేస్తా మని చెప్పారు. గెలలు కొనుగోలు చేసిన 2 రోజుల లో రైతు ఖాతా లో జమ చేస్తామని చెప్పారు. పె ద్దరాతుపల్లి గ్రామం శ్రీరాంపూర్ మండలంలో ఫ్యా క్టరీ నిర్మాణం జరుగుతుందని చెప్పారు.చిన్నక ల్వల గ్రామం సుల్తానాబాద్ మండలంలో ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. జిల్లా వ్యవ సాయ పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి , ఆయిల్ పామ్ పంటకి ప్రభుత్వం అందిస్తు న్న రాయితీల గురించి వివరించారు. ఆయిల్ పా మ్ పంట సాగును విస్తరించాలని ఆయిల్ పామ్ పంట ను ప్రోత్సహించాలని అనుబంధ శాఖ లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా వ్య వసాయ శాఖ అధికారి బి శ్రీనివాస్, జిల్లా వ్యవసా య సహకార అధికారి శ్రీమాల, హార్టికల్చర్ ఆఫీ సర్, మండల వ్యవసాయ అధికారులు, పాక్స్ అధికారులు , ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బంది పా ల్గొన్నారు.

## కే.టీ.ఆర్.కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 08 (నినాదం):**



బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను నంది నగర్లోని ఆయన నివాసంలో ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.ఈ సందర్భంగా కే.టీ.ఆర్ మాట్లాడుతూ,రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీ కి ఘన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని అన్నారు.

# సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతా

## నల్గొండ పర్యటనలో రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి జనవరి 8( నినాదం)**

సమస్యలు లేని పట్టణంగా నల్గొండ ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు . గురువారం అయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్-2 పథకం కింద కోటి నలభై ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 1100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60000 వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీ కరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో 50 లక్షల రూపాయల టీ ఏ టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించిన ఎస్ ఈ-2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. 68.83 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో నల్గొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని , రాష్ట్ర ముఖ్యమంత్రి ,మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో 272 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, 53 కోట్ల





రూపాయలతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, మరో 109 కోట్లతో సి సి రోడ్లు, 9 కోట్ల రూపాయలతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందని ,అందులో భాగంగా గురువారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, అలాగే బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ,ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్గొండ ను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో నల్గొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని అన్నారు. కార్పొరేషన్ కావడం వల్ల నల్గొండకు రాష్ట్ర ప్రభుత్వం నుండే కాకుండా కేంద్రం ద్వారా నిధులు వస్తాయని, నల్గొండ టౌన్ ను మోడల్ టౌన్ గా చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. 27 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నల్గొండ పట్టణాన్ని సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు . రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా 60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ,20వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు.మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు,ఫ్యాన్,బొమ్మలు మంజూరు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.



# నాచారం డివిజన్‌కు ఎంపీ లాడ్స్ నిధులు

## ఈటల రాజేందర్ కి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**కాప్రా, జనవరి 8 ( నినాదం ) :**

నాచారం సర్కిల్ నాచారం డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు కొమ్మగళ్ళ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్( పార్లమెంట్ సభ్యుల నియోజకవర్గ అభివృద్ధి నిధుల పథకం) నుండి నాచారం డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనుల కోసం 70 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గాను ఉప్పల్‌లోని అన్ని డివిజన్‌ల కంటే నాచారం డివిజన్‌కు అత్యధిక నిధులు కేటాయించినందుకు క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాచారం డివిజన్‌లో చేపట్టాల్సిన మూడు అభివృద్ధి పనుల గురించి విన్నవించగా ఎంపీ వాటిపై సానుకూలంగా స్పందించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై, స్థానిక సమస్యలపై పోరాడాలి. అటువంటి పోరాటాల్లో మీ వెంట నేను ఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్క ప్రకాష్, రవికాంత్, పాదం వెంకటేష్, ఉదయకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, యువ నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం)**

యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండలం పామాపురం, అప్పరాల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సందర్శించి యూరియా విక్రయ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ చేసే ప్రతి విక్రయ కేంద్రం వద్ద అక్కడికి వచ్చే రైతుల కోసం షామియానాతో పాటు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులను ఎక్కువ సేపు వేచి ఉంచనీయకుండా త్వరగా వారికి కావాల్సిన యూరియా ఇచ్చి పంపే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులకు యూరియా విక్రయించినప్పుడు సంబంధిత రిజిస్టర్లలో వారి పాస్ బుక్ వివరాలతో పాటు ఎంత విక్రయిస్తున్నారనే సమాచారాన్ని కూడా నమోదు చేయాలన్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం ఆధారంగా



పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి యూరియా సేల్ పాయింట్ వద్ద వ్యవసాయ శాఖ తరపున తప్పనిసరిగా ఒక ఏఈఓ ను కేటాయించి పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి యూరియా విక్రయ కేంద్రాల వద్ద అక్కడ యూరియా నిల్వకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతోపాటుగా సమీపంలోని ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలలో ఎక్కడ ఎంత స్టాకు ఉందని వివరాలను కూడా బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు.

**బస్తీ దవాఖాన భవనాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలి**

కొత్తకోట మండల కేంద్రంలో ఆత్మకూర్ రహదారిలో



నూతనంగా నిర్మిస్తున్న బస్తీ దవాఖాన భవన నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న బస్తీ దవాఖాన భవనాన్ని పనులు వారం రోజుల్లోగా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి దామోదర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





## డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం

**ఆర్మూర్, జనవరి 8 (నినాదం)**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్,ఇన్ పేషంట్ విభాగాలను,ఆపరేషన్ థియేటర్,శస్త్ర చికిత్స వార్డు,రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి,విధుల్లో ఉన్న వైద్యులు,సిబ్బంది హాజరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఎలా అని సిబ్బందిని నిలదీశారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,వైద్యులు,సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు.వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు. వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా,ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు. స్థానికంగా నెలకు సగటున ఎన్ని సాధారణ ప్రసవాలు చేస్తున్నారు. సిజేరియన్లు ఇక్కడే అవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తితో వస్తోన్న రవితేజ

'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అంటూ ఈ సంక్రాంతికి సందడి చేయడానికి రవితేజ సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందిన ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఆషికా రంగనాథ్, డిరపుల్ హయాతీ కథానాయికలు. జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇద్దరి భామల మధ్య నలిగిపోతోన్న వ్యక్తిగా రవితేజ తన మార్క్ కామెడీతో అలరిస్తున్నారు. ఇటీవల వరుస పరాజయాలతో ఉన్న రవితేజ ఇప్పుడు ఈసినామపై ఆశలు పెట్టుకున్నారు. ఇది విజయవంతం కావాలని కోరుకుంటున్నాడు.





# నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్

## ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ

మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడిరది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ`మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు.

NINADAM CINEMA

# చీకటిలో శోభిత

స్టార్ హీరోయిన్ శోభిత ధూళిపాళ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఈ చిన్నది తెలుగు అమ్మాయే అయినప్పటికీ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా రాణించింది. అలాగే తెలుగులోకూడా మంచి మంచి సినిమాలు చేసి హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నది. ఇక అక్కినేని హీరో నాగ చైతన్యతో ప్రేమలో పడి మ్యారేజ్ కూడా చేసుకుంది. అయితే మ్యారేజ్ అయినప్పటి నుంచి కొత్త సినిమా అనౌన్స్ చేయలేదు. ఈ క్రమంలో పెళ్లైనా వన్ ఇయర్‌కు గుడ్ న్యూస్ చెప్పింది. నాగచైతన్యతో పెళ్లి తర్వాత శోభిత ధూళిపాళ కొత్త సినిమా చేయబోతున్నట్లు తెలిపింది. ఇక ఈ సినిమాకు 'చీకటిలో' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అయితే ఈ మూవీ డైరెక్ట్ అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ్, హిందీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు శోభిత ధూళిపాళ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక పోస్టర్‌లో.. శోభిత రేడియో జాకీ లా కనిపిస్తుంది. ఆమె వెనకాల ఇన్వెస్టిగేషన్‌కి సంబంధించిన సెటప్ ఉంది. దీంతో చీకటిలో సినిమా థ్రిల్లర్ జానర్ అని తెలుస్తుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




# మన శంకర్ వరప్రసాద్ గారు నుంచి హుక్‌స్టెప్ సాంగ్



చిరంజీవి కథానాయకుడి అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రంలో 'హుక్ స్టెప్' సాంగ్‌ను విడుదల చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈ సాంగ్‌ను టెలికాస్ట్ చేయగా, అభిమానులే కాదు, వెంకటేశ్, అనిల్ రావిపూడి కూడా ఈ పాటకు డ్యాన్స్ వేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన ఈపాటను బాబా సెహగల్ ఆలపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం నుంచి వచ్చిన పాటల్లో ఇదే హైలైట్ కావడం గమనార్హం. అంతేకాదు, సోషల్‌మీడియాను కూడా ఓ ఊపు ఊపేయడం ఖాయం.





# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్` త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ `త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787